# ప్రజాస్వామ్య విలువలకు నిదర్శనం దుద్దిళ్ల శ్రీపాదరావు: సీపీ డాక్టర్ ఎం.రమేష్

శేరిలింగంపల్లి, మార్చ్ 02 (ప్రజాజ్యోతి): ?ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ స్పీకర్, దివంగత నేత దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి వేడుకలను సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్‌లో ఈరోజు ఘనంగా నిర్వహించారు. కమిషనరేట్ లో ఏర్పాటు చేసిన శ్రీపాదరావు చిత్రపటానికి సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం.రమేష్ పూలమాల వేసి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. ప్రజాసేవలో శ్రీపాదరావు చూపిన నిబద్ధత, 7లో..



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
మంగళవారం 3, మార్చి 2026 | www.prajajyothinews.com | పేజీలు :10



## శంషాబాద్ లో అక్రమ రెడీమిక్స్ ప్లాంట్లపై రెవెన్యూ

# అధికారులు కొరడా

- విజిలెన్స్ అధికారుల ఆదేశాలతో రెడీమిక్స్ ప్లాంట్లపై దాడులు
- అనుమతి లేకుండా అక్రమంగా 18 రెడీమిక్స్ ప్లాంట్లు గుర్తింపు
- 5 రెడీమిక్స్ ప్లాంట్లు సీజ్- మిగతా 13 రెడీమిక్స్ ప్లాంట్లు త్వరలో సీజ్ - సీజ్ చేసిన రెడీమిక్స్ ప్లాంట్ అను తిరిగి నడిపిస్తే క్రిమినల్ కేసులు - శంషాబాద్ తహసిల్దార్ రవీందర్ దత్

రాజేంద్రనగర్,మార్చి 02 (ప్రజా జ్యోతి) సీజ్ చేసిన రెడీమిక్స్ ప్లాంట్ అను తిరిగి నడిపిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని శంషాబాద్ తహసిల్దార్ రవీందర్ దత్ హెచ్చరించారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ జిఎచ్ఎంసి సర్కిల్ కొత్వాల్ గూడ డివిషన్‌లో ఉన్న అక్రమ రెడీమిక్స్ ప్లాంట్లపై రెవెన్యూ అధికారులకు కొరడా జులిపించారు. శంషాబాద్ సర్కిల్ కొత్వాల్ గూడ డివిజన్ ఔటర్ రింగ్ రోడ్డు పక్కన 111 జీవో కు విరుద్ధంగా ఎలాంటి అనుమతి లేకుండా అక్రమంగా రెడిమిక్స్ ప్లాంట్ నిర్వహిస్తున్నారని దానివల్ల చుట్టుపక్క ప్రాంతాల్లో ఉన్న ప్రజలకు వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ తో 6లో..

### పదవ తరగతి పరీక్షల్లో జిల్లాలోనే

# ఉత్తమ ఫలితాలు సాధించాలి

విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలి

-రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

శంషాబాద్ లోని జిల్లా ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులతో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖాముఖి

6లో..



# అంతర్ రాష్ట్ర మాదక ద్రవ్యాల ముఠా అరెస్ట్

164 కేజీల గంజాయి పట్టివేత

ఎల్బీనగర్ డీసీపీ అనురాధ

5లో..



## విద్యార్థులు ఏఐతో

# పోటీపడాలి

-ట్రస్మా రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రామేశ్వర్ రెడ్డి

- సంస్కృతి పాఠశాలలో ఆకట్టుకున్న విద్యా వైజ్ఞానిక ప్రదర్శన

3లో..



# టిమ్ డ్రేపర్ నెట్‌వర్క్‌తో హైదరాబాద్ లోని డ్రాపర్ స్టార్టప్ హబ్

**- 20 ప్రారంభ దశ స్టార్టప్‌లకు పెట్టుబడులు**

**కో-వర్కింగ్‌ను దాటి యాక్సిలరేషన్ దశలోకి ప్రవేశం**

**- హైదరాబాద్‌కు కొత్త ప్రారంభ దశ పెట్టుబడి ఊపిరి**




**శేరిలింగంపల్లి,మార్చి 02 (ప్రజాజ్యోతి):** హైదరాబాద్ స్టార్టప్ పరిసర వ్యవస్థకు ముఖ్యమైన ఊతంగా,ఇప్పటి వరకు డ్రాపర్ స్టార్టప్ హౌస్ హైదరాబాద్ గా ఉన్న సంస్థ ఇప్పుడు అధికారికంగా డ్రాపర్ స్టార్టప్ హబ్ హైదరాబాద్ గా మారింది.సిలికాన్ వ్యాలీ వెంచర్ క్యాపిటలిస్ట్ టైం డ్రాప్ స్థాపించిన గ్లోబల్ డ్రేపర్ నెట్‌వర్క్ మద్దతుతో ఈ హబ్ ప్రారంభ దశ పెట్టుబడులు యాక్సిలరేషన్ వ్యూహాన్ని ప్రకటించింది.హబ్ మొత్తం 20 ప్రారంభ దశ స్టార్టప్‌లలో పెట్టుబడులు పెట్టాలని ప్రణాళిక వేసింది. ఒక్కో స్టార్టప్‌కు ?50 లక్షల నుండి ?50 కోట్ల వరకు పెట్టుబడి అందించనుంది.ఇది కో-వర్కింగ్,కో-లివింగ్ మోడల్ నుండి పెట్టుబడి ఆధారిత యాక్సిలరేటర్ ప్లాట్‌ఫారమ్‌గా మార్పును సూచిస్తోంది.గచ్చిబౌలిలో నిర్వహించిన సమావేశంలో సహ వ్యవస్థాపకులు చైతన్య, సాయి కృష్ణ,దీపిక మాట్లాడుతూ... మేము కమ్యూనిటీ బిల్డింగ్ దశను దాటి, నిర్మాణాత్మక యాక్సిలరేషన్ దిశగా అడుగులు వేస్తున్నాం.ప్రారంభ దశ వ్యవస్థాపకులను గుర్తించి,వారికి మార్గనిర్దేశం చేసి, పెట్టుబడులు పెట్టడం మా లక్ష్యం. హైదరాబాద్ స్టార్టప్ క్యాపిటల్ పైప్‌లైన్‌ను బలోపేతం చేయడంలో ఇది కీలకమైన అడుగు అన్నారు.ప్రారంభంలో గ్లోబల్ డ్రాపర్ స్టార్టప్ హౌస్ నెట్‌వర్క్‌లో భాగంగా ప్రారంభమైన హైదరాబాద్ కేంద్రం కో-వర్కింగ్ ం కో-లివింగ్ వ్యాపార వాతావరణంగా పనిచేసింది. ఇప్పుడు ఇది అధికారికంగా ప్రారంభ దశ పెట్టుబడులు,యాక్సిలరేషన్ దిశగా అడుగులు వేస్తోంది. కమ్యూనిటీ కార్యక్రమాలు యథావిధిగా కొనసాగుతాయి.టైం డ్రాపర్ స్థాపించిన గ్లోబల్ డ్రేపర్ ఎకోసిస్టమ్ పరిధిలో ఈ హబ్ పనిచేస్తోంది. టిమ్ డ్రేపర్ ప్రారంభ దశలో పెట్టుబడులు పెట్టిన సంస్థల్లో టెస్లా స్కైప్ కాయిన్స్ రాబిన్హుడ్ బ్యాడ్ స్పేస్ ఉన్నాయి. హబ్ నుంచి వెలువడే స్కేలబుల్ స్టార్టప్‌లకు గ్లోబల్ డ్రేపర్ నెట్‌వర్క్ మద్దతు అందించడానికి ఆసక్తి వ్యక్తం చేసింది.హబ్ తన 12-రోజుల డ్రేపర్ ఫౌండర్స్ ప్రోగ్రామ్ రెండో ఎడిషన్‌ను కూడా ప్రకటించింది.ఇది డ్రేపర్ బ్యానర్ కింద భారతదేశంలో మొదటి ఇంటెన్సివ్ రెసిడెన్షియల్ యాక్సిలరేటర్‌గా గుర్తింపు పొందింది.ఏప్రిల్‌లో ప్రారంభమయ్యే ఈ ప్రోగ్రామ్‌కు బహుళ దశల ఎంపిక ప్రక్రియ ద్వారా ప్రతిభావంతులైన వ్యవస్థాపకులను ఎంపిక చేస్తారు. ఎంపికైన వారికి లోతైన శిక్షణ, మెంటర్‌షిప్, ఇన్వెస్టర్ యాక్సెస్,గ్లోబల్ ఎకోసిస్టమ్ పరిచయం కల్పించబడుతుంది. స్టార్టప్‌లను ఇన్‌స్టిట్యూషనల్ క్యాపిటల్‌కు సిద్ధం చేయడం ఈ యాక్సిలరేటర్ లక్ష్యం.హబ్‌కు మెంటర్ మరియు సలహాదారుగా ఉన్న వివేక్ వర్మ మాట్లాడుతూ...హైదరాబాద్ ఒక కీలక మలుపు దశలో ఉంది. నగరానికి ప్రతిభ, పరిశోధన లోతు,అమలు సామర్థ్యం ఉన్నాయి. ఇప్పుడు అవసరమయ్యేది నిర్మాణాత్మక ప్రారంభ దశ రిస్క్ క్యాపిటల్, క్రమశిక్షణ గల మెంటర్‌షిప్. మా లక్ష్యం కేవలం స్టార్టప్‌లకు నిధులు అందించడం కాదు; పెట్టుబడులకు సిద్ధమైన వ్యవస్థాపకులను తీర్చిదిద్దడం అన్నారు.

# శ్రీ చైతన్య స్కూల్లో ఘనంగా జాతీయ వైజ్ఞానిక దినోత్సవ వేడుకలు



**శేరిలింగంపల్లి, మార్చ్ 02 (ప్రజాజ్యోతి):** భారత శాస్త్ర ప్రపంచంలో సి.వి. రామన్ చేసిన కృషిని, అమూల్యమని, విద్యార్థులు ఈ విధమైన పరిశోధనా కార్యక్రమాల్లో పాల్గొంటే భవిష్యత్తుతో గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదుగు తారని మెహిదీపట్నం జోన్ లో ఈస్ట్ మారేడ్ పల్లి బ్రాంచ్ ప్రిన్సిపాల్ రమ్య అన్నారు.జాతీయ వైజ్ఞానిక దినోత్సవాన్ని పురస్కరించుకొని శ్రీ చైతన్యస్కూల్ బ్రాంచ్ లో సి.వి. రామన్ కి ఘన నివాళులు అర్పిస్తూ సైన్స్ ఫెయిర్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ ఇలాంటి సైన్స్ ఫెయిర్ల ద్వారా విద్యార్థులలో శాస్త్రీయ దృష్టికోణం పెంపొందుతుందని, సైన్సు కేవలం ఒక చదువుగా కాకుండా, సమస్యలను పరిష్కరించే సాధనంగా ఉపయోగించాలన్నారు.భవిష్యత్తులో ఇలాంటి మరిన్ని ప్రాజెక్టులను ప్రోత్సాహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎ.జి.ఎం బి.కృష్ణ, ఆర్. ఐ చక్రి,అకాడమిక్ కోఆర్డినేటర్ జైపాల్‌రెడ్డి, ప్రిన్సిపల్ రమ్య, డీన్ భిక్షపతి,సి అండ్ ఐ ఇన్చార్జిలు స్వప్న,అనిల్,ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సమగ్ర సాంస్కృతిక విధానాన్ని ఏర్పాటు చేయాలి

**- తెలంగాణ ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్**



**కుత్బుల్లాపూర్ మార్చ్ 2(ప్రజా జ్యోతి )** నేడు తెలంగాణ ప్రజానాట్యమండలి రాష్ట్రసమితి పిలుపు మేరకు రాష్ట్ర వ్యాపితంగా జిల్లా కలెక్టర్ కార్యాలయము లో వినతి పత్రాలు సమర్పించడం జరిగినది.అందులో భాగంగా మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ కార్యాలయము లో జిల్లా సమితి ఆధ్వర్యంలో ప్రజావాణిలో ఈ క్రింది డిమాండ్లతో కూడిన వినతి పత్రం ఇచ్చారు.కళాకారులు ఒక సమాజానికి వెన్నెముక వంటివారు. సంస్కృతిని, కళలను కాపాడే వారికి తగిన గుర్తింపు, ఆర్థిక భరోసా కల్పించడం ప్రభుత్వాల మరియు సమాజం యొక్క బాధ్యత. కళాకారుల సంక్షేమం కోసం ఒక సమగ్ర సాంస్కృతిక విధానం అమలుపర్చాలని, అర్హులైన ప్రతి కళాకారుడికి రాష్ట్రవ్యాప్త గుర్తింపు కార్డులు జారీ చేయాలి. దీని ద్వారా ప్రయాణ సౌకర్యాలు, ప్రభుత్వ పథకాల్లో ప్రాధాన్యత లభిస్తుంది.కళాకారుల నైపుణ్యాలు, వారి చిరునామాలతో కూడిన ఒక ఆన్‌లైన్ పోర్టల్‌ను ఏర్పాటు చేయాలి. దీనివల్ల కళాకారులకు అవకాశాలు కల్పించడం సులభతరం అవుతుంది.కళాకారుల ప్రధాన సమస్య వారి ఆదాయంలో స్థిరత్వం లేకపోవడం. దీనిని పరిష్కరించడానికి: వయసు పైబడిన మరియు పేదరికంలో ఉన్న కళాకారులకు నెలకు కనీసం 10,000 వరకు గౌరవ వేతనం అందించాలి. బీమా సౌకర్యం: ప్రతి కళాకారుడికి ఉచిత ఆరోగ్య బీమా మరియు ప్రమాద బీమా కల్పించాలి. ప్రతి జిల్లా కేంద్రంలో అత్యాధునిక సౌకర్యాలతో కూడిన 'కళా ప్రాంగణాలు' నిర్మించాలి. ఇక్కడ ప్రదర్శనలకు కళాకారుల నుండి తక్కువ అద్దె వసూలు చేయాలి.క్రీడాకారులకు మల్లె కళాకారులకు కూడా సాంస్కృతిక కోటా కింద ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించాలని,అర్హులైన నిరుపేద కళాకారులకు డబుల్ బెడ్ రూం ఇళ్లు కల్పించాలని తదితర అంశాలను ప్రస్తావిస్తూ వినతిపత్రం సమర్పించారు.లిఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ప్రమీల,వెంకటాచారి,రాములు,బాబు,బాపురాజు,సాయిదమ్మ,మాధవి, రామాతార,మణెమ్మ,భారతి,ఐలమ్మ,వెంకటమ్మ, అండాలు,తదితరులు పాల్గొన్నారు.

# దోమల నివారణకు చర్యలు తీసుకోండి

**-బాచుపల్లి మండల కార్యదర్శి పాలభిందెల శ్రీనివాస్**




**కుత్బుల్లాపూర్ మార్చ్ 2(ప్రజా జ్యోతి )** జీహెచ్ఎంసీ నిజాంపేట్ సర్కిల్లోని ప్రజావాణిలో సిపిఐ ఆధ్వర్యంలో దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం సిపిఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలభిందెల శ్రీనివాస్ మాట్లాడుతూ నిజాంపేట్ సర్కిల్ పరిధిలో చెరువులు, కుంటలలో గుర్రపు డెక్కలతో నిండిపోవడం వల్ల వాటిని ఆధారం చేసుకొని దోమలు పెరిగిపోతువున్నాయి అని అన్నారు. కనుక దోమలను అరికట్టడానికి అధికారులు చర్యలు తీసుకోవాలని లేకపోతే ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున నిరసనలు నిర్వహిస్తాము అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు పొన్నకంటి దస్తగిరి, పి. కవిత, శివ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఇంద్రనగర్ కాలనీలో డ్రైనేజ్ సమస్య పరిష్కరించాలి

**- డీసీకి విజ్ఞప్తి**

**-రాష్ట్ర ఓబిసి నాయకులు చిత్రల సంతోష్ కుమార్ సాగర్**



**అల్వాల్ మార్చ్ 2 (ప్రజా జ్యోతి)** ఈ రోజు మల్కాజ్గిరి నియోజకవర్గం అల్వాల్ సర్కిల్ ఉమ్మడి వెంకటాపురం డివిజన్ , ఇప్పుడు మూడు డివిజన్లో. కనాజిగూడ, భూదేవి నగర్, వెంకటాపురం, నెలకొన్న సమస్యలపై అల్వాల్ డిసి భోగేశ్వర రావు గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. కనాజిగూడ డివిజన్ ఇంద్రనగర్ కాలనీలో డ్రైనేజ్ సమస్య తీర్చాలని సుభాష్ నగర్ టు ఎండి ఫామ్ రోడ్ వరకు స్ట్రీట్ లైట్స్ వెలగడం లేదని ,దోమల బెడద ఎక్కువగా ఉందని ఫాగింగ్ చేయాలని, స్ట్రీట్ డాగ్స్ ని అరికట్టాలని, అన్ని కాలనీలో జీబ్రా క్రాసింగ్ సైన్ బోర్డు ఏర్పాటు చేయాలని, స్పీడ్ బ్రేకర్స్, డంపర్, ఏర్పాటు చేయాలని, అన్ని రోడ్లలో ప్యాచ్ వర్క్ పూర్తి చేయాలని, పలు సమస్యలపై అన్ని కాలనీలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు అల్వాల్ డిసి, గారి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓబిసి నాయకులు చిత్రల సంతోష్ కుమార్ సాగర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు అశోక్ కుమార్, నందకుమార్ ,నిరంజన్, రాజన్ కుమార్, భాష, బాల నరసింహ, రాము, కుమార్ ,శ్రీధర్ గౌడ్, ముక్తార్ ఖాన్ ,బాబన్న, నాగరాజు ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



# కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని సూరారం డివిజన్ లో గల కృష్ణానగర్ భవాని నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వారి సమస్యల పై మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ గ మర్యాదపూర్వకంగా కలిశారు



**కుత్బుల్లాపూర్ మార్చ్ 2(ప్రజా జ్యోతి )** కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలో సూరారం డివిజన్ లో గల కృష్ణానగర్ మరియు భవాని నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ వారు తమ కాలినీలలో అంతర్గత రోడ్లు మరియు డ్రైనేజీ నిర్మాణాలు చేపట్టాలని స్థానిక కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరియు మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ కలిసి తమ సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వారి యొక్కసమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సాధ్యమైనంత తొందరగా రోడ్లు మరియు డ్రైనేజీ నిర్మాణాలను పునరుద్ధరిస్తామని తెలియజేశారు అదేవిధంగా నియోజకవర్గానికి చెందిన పలువురు వివిధ శుభకార్యాల సంబంధించిన ఆహ్వాన పత్రికలను నివాసంలో శ్రీశైలం గౌడ్ అందజేశారు ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు బషీరుద్దీన్, గణేష్ రెడ్డి, నాగరాజు చారి, కలీం మరియు అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు...

# గొల్లగూడలో సీసీ రోడ్డు పనులకు శ్రీకారం



**చేవెళ్ల మార్చి 02(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మండల పరిధిలోని గొల్లగూడ గ్రామం 2వ వార్డులో హెచ్ఎండీఏ నిధులు రూ. 10 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు సోమవారం శ్రీకారం చుట్టారు. గ్రామ సర్పంచ్ చెవుల నిర్మల నర్సింలు స్థానిక నేతలతో కలిసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. రహదారి సమస్యలతో ఇబ్బందులు పడుతున్న ప్రజలకు ఈ సీసీ రోడ్డు ఉపశమనం కలిగిస్తుందని పేర్కొన్నారు. పనులు నాణ్యతతో, నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామస్తులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# మడ్ ఫోర్డ్ అంబేద్కర్ నగర్ వాసులకు అభినందనలు

**శ్రీ గణేష్ హామీ -- ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి కృషి**

**- ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నివాసులతో సమావేశం**



**బోయిన్ పల్లి, మార్చి 02 (ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్ వార్డు 3 మడ్ ఫోర్డ్ ప్రాంతంలోని అంబేద్కర్ నగర్ వాసులు సోమవారం పికెట్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్‌ను కలసి తమ స్థలాలలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సమ్మతి పత్రాలు అందజేశారు. తమ స్థలాలలో ఇరుకు ఇళ్లలో పిల్లాపాపలతో నివసించడం కష్టసాధ్యమై, ప్రస్తుతం అద్దె ఇళ్లలో ఉంటున్నామని వాసులు వివరించారు. ప్రభుత్వం తమ స్థలాలలో ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి ఇస్తే తమ కష్టాలు తొలగిపోతాయని కోరారు. వారి విజ్ఞప్తికి స్పందించిన ఎమ్మెల్యే శ్రీ గణేష్, సంబంధిత అధికారులను క్షేత్రస్థాయిలో పరిశీలన చేయాలని ఆదేశిస్తానని తెలిపారు. సాధ్యాసాధ్యాలను అధ్యయనం చేసి రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి, త్వరితగతిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం జరిగేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పేదలకు గౌరవప్రదమైన గృహాలను అందించాలనే ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా ముందుకు వచ్చిన అంబేద్కర్ నగర్ వాసులను ఎమ్మెల్యే అభినందించారు.

# విద్యార్థులకు పరీక్షప్యాడ్లు అందజేత

**- నల్ల రఘుమారెడ్డి హనుమాన్ టెంపుల్ మాజీ చైర్మన్**



**ఎల్బీనగర్ (ప్రజాజ్యోతి) ప్రతినిధి :** కర్మాన్ఘాట్ పరిధిలో జడ్పి హెచ్ ఎస్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదవుతున్న విద్యార్థిని విద్యార్థులకు తమ వంతు సహాయంగా పరీక్ష ప్యాడ్లు హనుమాన్ టెంపుల్ మాజీ చైర్మన్ రఘు మా రెడ్డి విద్యార్థులకు అందజేశారు విద్యార్థులు ఎటువ ంటి ఆందోళన చెందకుండా చక్కటి ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు రాసి ఎలా టి ఒత్తిడి లేకుండా పరీక్షలు రాయాలని విద్యార్థులకు సూచన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాధవ నగర్ కాలనీ అధ్యక్షులు గోపాల్ ముదిరాజ్ నిష్కాంత్ రెడ్డి గౌతం ండ్డి బత్తుల శ్రీనివాస్ రెడ్డి కిరణ్ కుమార్ గుప్తా తిరుమలేష్ కురుమ తిరుమల జడ్పి హెచ్ఎస్ ప్రధాన ఉపాధ్యాయురాలు పద్మ కృపాకర్ రెడ్డి బాలకృష్ణ ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# విద్యార్థులు ఏఐతో పోటీపడాలి

**-ట్రస్మా రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రామేశ్వర్ రెడ్డి**

**- సంస్కృతి పాఠశాలలో ఆకట్టుకున్న విద్యా వైజ్ఞానిక ప్రదర్శన**






**కూకట్ పల్లి, మార్చి 02 (ప్రజా జ్యోతి) :** రానున్న కాలం కృత్రిమ మేధా ( ఏ ఐ ) దేనని విద్యార్థులు ఏఐ తో పోటీపడేలా తయారవ్వాలని తెలంగాణ గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాల సంఘం(ట్రస్మా) రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కె. రామేశ్వర్ రెడ్డి అన్నారు. జగద్గిరిగుట్ట రాజీవ్ గృహకల్ప లోని సంస్కృతి పాఠశాలలో ఏర్పాటుచేసిన విద్యా వైజ్ఞానిక ప్రదర్శనను ఆయన ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు తయారుచేసిన నమూనాలను, వర్కింగ్ మోడల్స్ ను, భౌతిక, రసాయన శాస్త్ర ప్రయోగాలను తిలకించారు. విద్యార్థులు రూపొందించిన వర్కింగ్ మోడళ్లు ఎంతగానో ఆకట్టుకున్నాయని రామేశ్వర్ రెడ్డి అభినందించారు. ప్రస్తుత కాలంలో ఏఐ ప్రాచుర్యంలోకి వస్తున్న తరుణంలో పాఠశాల స్థాయిలోనే విద్యార్థులు ఎంతో వినూత్నంగా ఆలోచించి ప్రాజెక్టులను రూపొందించడం గొప్ప విషయం అన్నారు. విద్యార్థులు నిర్వహించిన బ్లడ్ గ్రూప్ పరీక్షలలో ఆయన పాల్గొని రక్త పరీక్షలు చేయించుకున్నారు. పాఠశాలకు చెందిన విద్యార్థుల తల్లిదండ్రులు సుమారు 60 మందికి విద్యార్థులు బ్లడ్ గ్రూపు పరీక్షలను చేసి వారి వారి గ్రూప్ లను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ గడ్డమీది బాలరాజు, ట్రస్మా మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బిర్రు ఆంజనేయులు, ట్రాపసా గ్రేటర్ కుత్బుల్లాపూర్ అధ్యక్షులు వినోద్ జాదవ్, వైష్ణవి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ సి హెచ్ నరసింహులు గౌడ్, సురభి విద్యాలయం కరస్పాండెంట్ నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ఆల్విన్ కాలనీ డివిజన్ లో నెలకొన్న డ్రైనేజీ సమస్యను వెంటనే పరిష్కరించాలి

**-ఎమ్మెల్యే, మాజీ కార్పొరేటర్ ఆదేశాల మేరకు సమస్యను పరిష్కరించన యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్**



**కూకట్ పల్లి, మార్చి 02 (ప్రజా జ్యోతి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ పీజేఆర్ నగర్ ఫేస్ 2 కాలనీలో డ్రైనేజీ పొంగి సమస్యగా ఉందని కాలనీ ప్రజలు శేరిలింగంపల్లి శాసనసభ్యులు పి.ఎ.సి చైర్మన్ అరేకపూడి గాంధీ ని డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ని కలిసి సమస్యను వివరించారు. ఎమ్మెల్యే, మాజీ కార్పొరేటర్ ఆదేశాల మేరకు యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ కాలనీలో పర్యటించి ఎయిర్ టెక్ యంత్రంతో డ్రైనేజీ లైన్ ను దగ్గరుండి క్లియర్ చేయించి సమస్యను పరిష్కరించారు. అదేవిధంగా కాలనీ లో ఉన్న చిన్న డ్రైనేజీ లైన్ తో సమస్య ఏర్పడుతుందని, నూతన డ్రైనేజీ లైన్ నిర్మాణం కొరకు ఎమ్మెల్యే, మాజీ కార్పొరేటర్ దృష్టికి తీసుకువెళ్లి నూతన డ్రైనేజీ లైన్ మంజూరు చేయిస్తామని యువనేత కాలనీ వాసులకు హామీ ఇచ్చారు.

# టిమ్ డ్రేపర్ నెట్‌వర్క్‌తో హైదరాబాద్ లోని డ్రాపర్ స్టార్టప్ హబ్

**- 20 ప్రారంభ దశ స్టార్టప్‌లకు పెట్టుబడులు**

**కో-వర్కింగ్‌ను దాటి యాక్సిలరేషన్ దశలోకి ప్రవేశం**

**- హైదరాబాద్‌కు కొత్త ప్రారంభ దశ పెట్టుబడి ఊపిరి**



**శేరిలింగంపల్లి,మార్చి 02 (ప్రజాజ్యోతి):** హైదరాబాద్ స్టార్టప్ పరిసర వ్యవస్థకు ముఖ్యమైన ఊతంగా,ఇప్పటి వరకు డ్రాపర్ స్టార్టప్ హౌస్ హైదరాబాద్ గా ఉన్న సంస్థ ఇప్పుడు అధికారికంగా డ్రాపర్ స్టార్టప్ హబ్ హైదరాబాద్ గా మారింది. సిలికాన్ వ్యాలీ వెంచర్ క్యాపిటలిస్ట్ టైం డ్రాప్ స్థాపించిన గ్లోబల్ డ్రేపర్ నెట్‌వర్క్ మద్దతుతో ఈ హబ్ ప్రారంభ దశ పెట్టుబడులు యాక్సిలరేషన్ వ్యూహాన్ని ప్రకటించింది. హబ్ మొత్తం 20 ప్రారంభ దశ స్టార్టప్‌లలో పెట్టుబడులు పెట్టాలని ప్రణాళిక వేసింది. ఒక్కో స్టార్టప్‌కు ?50 లక్షల నుండి ?50 కోట్ల వరకు పెట్టుబడి అందించనుంది. ఇది కో-వర్కింగ్,కో-లివింగ్ మోడల్ నుండి పెట్టుబడి ఆధారిత యాక్సిలరేటర్ ప్లాట్‌ఫారమ్‌గా మార్పును సూచిస్తోంది. గచ్చిబౌలిలో నిర్వహించిన సమావేశంలో సహ వ్యవస్థాపకులు చైతన్య, సాయి కృష్ణ,దీపిక మాట్లాడుతూ… మేము కమ్యూనిటీ బిల్డింగ్ దశను దాటి, నిర్మాణాత్మక యాక్సిలరేషన్ దిశగా అడుగులు వేస్తున్నాం. ప్రారంభ దశ వ్యవస్థాపకులను గుర్తించి,వారికి మార్గనిర్దేశం చేసి, పెట్టుబడులు పెట్టడం మా లక్ష్యం. హైదరాబాద్ స్టార్టప్ క్యాపిటల్ పైప్‌లైన్‌ను బలోపేతం చేయడంలో ఇది కీలకమైన అడుగు అన్నారు. ప్రారంభంలో గ్లోబల్ డ్రాపర్ స్టార్టప్ హౌస్ నెట్‌వర్క్‌లో భాగంగా ప్రారంభమైన హైదరాబాద్ కేంద్రం కో-వర్కింగ్ ం కో-లివింగ్ వ్యాపార వాతావరణంగా పనిచేసింది. ఇప్పుడు ఇది అధికారికంగా ప్రారంభ దశ పెట్టుబడులు,యాక్సిలరేషన్ దిశగా అడుగులు వేస్తోంది. కమ్యూనిటీ కార్యక్రమాలు యథావిధిగా కొనసాగుతాయి. టైం డ్రాపర్ స్థాపించిన గ్లోబల్ డ్రేపర్ ఎకోసిస్టమ్ పరిధిలో ఈ హబ్ పనిచేస్తోంది. టిమ్ డ్రేపర్ ప్రారంభ దశలో పెట్టుబడులు పెట్టిన సంస్థల్లో టెస్లా స్కైప్ కాయిన్స్ రాబిన్హుడ్ బ్యాడ్ స్పేస్ ఉన్నాయి. హబ్ నుంచి వెలువడే స్కేలబుల్ స్టార్టప్‌లకు గ్లోబల్ డ్రేపర్ నెట్‌వర్క్ మద్దతు అందించడానికి ఆసక్తి వ్యక్తం చేసింది. హబ్ తన 12-రోజుల డ్రేపర్ ఫౌండర్స్ ప్రోగ్రామ్ రెండో ఎడిషన్‌ను కూడా ప్రకటించింది. ఇది డ్రేపర్ బ్యానర్ కింద భారతదేశంలో మొదటి ఇంటెన్సివ్ రెసిడెన్షియల్ యాక్సిలరేటర్‌గా గుర్తింపు పొందింది. ఏప్రిల్‌లో ప్రారంభమయ్యే ఈ ప్రోగ్రామ్‌కు బహుళ దశల ఎంపిక ప్రక్రియ ద్వారా ప్రతిభావంతులైన వ్యవస్థాపకులను ఎంపిక చేస్తారు. ఎంపికైన వారికి లోతైన శిక్షణ, మెంటర్‌షిప్, ఇన్వెస్టర్ యాక్సెస్,గ్లోబల్ ఎకోసిస్టమ్ పరిచయం కల్పించబడుతుంది. స్టార్టప్‌లను ఇన్‌స్టిట్యూషనల్ క్యాపిటల్‌కు సిద్ధం చేయడం ఈ యాక్సిలరేటర్ లక్ష్యం. హబ్‌కు మెంటర్ మరియు సలహాదారుగా ఉన్న వివేక్ వర్మ మాట్లాడుతూ… హైదరాబాద్ ఒక కీలక మలుపు దశలో ఉంది. నగరానికి ప్రతిభ, పరిశోధన లోతు,అమలు సామర్థ్యం ఉన్నాయి. ఇప్పుడు అవసరమయ్యేది నిర్మాణాత్మక ప్రారంభ దశ రిస్క్ క్యాపిటల్, క్రమశిక్షణ గల మెంటర్‌షిప్. మా లక్ష్యం కేవలం స్టార్టప్‌లకు నిధులు అందించడం కాదు; పెట్టుబడులకు సిద్ధమైన వ్యవస్థాపకులను తీర్చిదిద్దడం అన్నారు.



# బాల్య వివాహాల నిర్మూలన అవగాహన సదస్సు

## - ఉప్పల్ ఎమ్మెల్యే బడారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్ మార్చి 2 ప్రజా జ్యోతి** బాల్య వివాహాల నిర్మూలన లక్ష్యంగా తెలంగాణ రాష్ట్రంలో నిర్వహిస్తున్న 100 రోజుల బాల్య వివాహాల నిర్మూలన చైల్డ్ మ్యారేజ్ ఫ్రీ ? భారత్ అవగాహన కార్యక్రమంలో భాగంగా ఉప్పల్ నియోజకవర్గంలో జరిగిన కార్యక్రమంలో బండారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బాల్య వివాహాలు సమాజానికి శాపమని, ముఖ్యంగా బాలికల భవిష్యత్తును నాశనం చేసే దుష్ప్రభావం కలిగిస్తాయని పేర్కొన్నారు. 18 ఏళ్ల లోపు అమ్మాయిలకు, 21 ఏళ్ల లోపు అబ్బాయిలకు వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని స్పష్టం చేస్తూ తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు, సమాజంలోని ప్రతి ఒక్కరూ దీనిపై అవగాహన కలిగి బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారుబాల్య వివాహాల నివారణకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు ప్రజల సహకారం ఎంతో అవసరమని, ప్రతి గ్రామం, ప్రతి కాలనీలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి బాల్య వివాహ రహిత తెలంగాణ లక్ష్యాన్ని సాధించాల్సిన అవసరం ఉందని అన్నారుఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చిలుక నగర్ మోడల్ గ్రేవ్ యార్డ్ కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోండి ఎమ్మెల్యే బండారి

## -కొత్త కాంట్రాక్టర్ తో పెండింగ్ పనులను పూర్తి చేపియండి ఎమ్మెల్యే బండారి

**ఉప్పల్ మార్చ్ 2 ప్రజా జ్యోతి** ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి చిల్కానగర్ డివిజన్లోని మోడల్ గ్రేవీ యార్డ్ కాంట్రాక్టర్ పై వెంటనే చర్యలు తీసుకోవాలని , బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ తో కలిసి ఉప్పల్ జోనల్ కమిషనర్ రాధిక గుప్తా కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి రాధిక గుప్తా తో మాట్లాడుతూ చిలుకానగర్ మోడల్ గ్రేవ్ యార్డ్ కి 2 కోట్ల రూపాయల నిధులు శాంక్షన్ కావడం జరిగిందని కాంట్రాక్టర్ పనులు మొదలు పెట్టి సుమారు సంవత్సరం న్నర సమయం గడిచిన ఇంకా పనులు పూర్తి కాలేదని కాంట్రాక్టర్ కి ఆరు నెలల సమయంలో పని పూర్తి చేయాలని వర్క్ ఆర్డర్ ఉన్నా కూడా సంవత్సరంన్నర కాలంలో కూడా పనులు పూర్తి చేపట్టకపోగా పార్ట్ పేమెంట్ బిల్ పొందిన కూడా పనుల జాప్యం జరుగుతుందని జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులు మూడు నోటీసులు ఇచ్చిన పట్టించుకోకుండా పనులు చేపట్టడం లేదని వెంటనే కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకొని వేరే కాంట్రాక్టర్ తో గ్రేవీ పనులు పూర్తి చేసి ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా త్వరితగతిన పనులు పూర్తి చేసి గ్రేవి యార్డ్ ని ప్రజలకు అందుబాటులో తెచ్చే విధంగా చర్యలు చేపట్టాలని జోనల్ కమిషనర్ గారికి తెలపడం జరిగింది. సానుకూలంగా



స్పందించిన జోనల్ కమిషనర్ రాధిక గుప్తా వెంటనే జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులకు ఆదేశాలు జారీ చేసి కాంట్రాక్టర్ తో వెంటనే పనులు పూర్తయ్యే విధంగా అన్ని చర్యలు చేపట్టాలని కాంట్రాక్టర్ పై వెంటనే చర్యలు చేపట్టాల్సిందిగా ఆదేశించడం జరిగింది కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ డివిజన్ నాయకులు ఎదుల కొండల్ రెడ్డి ,జల్లి మోహన్, కోకొండ జగన్, ముద్దం శ్రీనివాస్ యాదవ్, బంటి, శ్యామ్ ,బాలు మొదలగువారు పాల్గొన్నారు.

# బి ఎల్ ఆర్ ట్రస్ట్ ద్వారా ఎంబిబిఎస్ విద్యార్థులకు ఫీజు చెక్కుల పంపిణీ



**ఉప్పల్ మార్చి 2 ప్రజా జ్యోతి** ఉప్పల్ నియోజకవర్గానికి చెందిన ఎంబీబీఎస్ విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించేందుకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి 11 మంది విద్యార్థులకు దాదాపు 6 లక్ష రూపాయల చెక్కులు అందజేయడం జరిగింది. ఉప్పల్ డీసీ కార్యాలయంలో డీసీ రాజు చేతుల మీదుగా ఎంబీబీఎస్ చెక్కులు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, విద్య భవిష్యత్తుకు బాటలు వేసే ప్రధాన ఆయుధమని పేర్కొన్నారు. పేద మధ్యతరగతి కుటుంబాల నుంచి వచ్చిన ప్రతిభావంతమైన విద్యార్థులకు బి ఎల్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ అండగా నిలుస్తుంది అని ఆయన అన్నారు వైద్య విద్య అభ్యసిస్తూ భవిష్యత్తులో సమాజానికి సేవ చేసే వైద్యులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి ఉప్పల్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు,పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. ఎంబీబీఎస్ విద్యార్థులు బండారి లక్ష్మారెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.

# మల్లన్న--బీరప్పగుడి అభివృద్ధికి విరాళాల వెల్లువ

**చేవెళ్ల మార్చి 02(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మండల పరిధిలోని నాంచేరి గ్రామంలో మల్లన్న, బీరప్ప గుడి అభివృద్ధి కోసం స్థానిక ప్రజాప్రతినిధులు, దాతలు ముందుకు వచ్చారు. చేవెళ్ల మున్సిపల్ బీజేపీ అధ్యక్షుడు, 12వ వార్డు కౌన్సిలర్ అత్తెల్లి మనిషా అనంత్ రెడ్డి రూ. 51 వేల చెక్కును ఆలయ కమిటీకి అందజేశారు. అలాగే చేవెళ్ల మాజీ ఎంపీపీ మల్గారి విజయలక్ష్మి రమణారెడ్డి, డా. వైభవ్ రెడ్డి రూ. 51 వేల విరాళాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధికి సహకరించిన దాతలను గ్రామస్తులు ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ అభివృద్ధి, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు ప్రజాప్రతినిధులు, దాతలు ఇదే విధంగా అండగా నిలవాలని గ్రామ పెద్దలు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జై శంకర్, కొత్తపల్లి సాయిరాం, ఇంద్రసేన రెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# కబీర్ నగర్ వాసుల చిరకాల స్వప్నం, నాళా స్లాబ్ పూర్తి

## ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కు కృతజ్ఞతలు తెలిపిన కాలనీవాసులు



**కూకట్ పల్లి, మార్చి 02 (ప్రజా జ్యోతి) :** ఉమ్మడి మూసాపేట్ డివిజన్ కబీర్ నగర్, అవంతి నగర్ తోట లో కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మూసాపేట్ మాజీ కార్పోరేటర్ తూము శ్రావణ్ కుమార్ తో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా కబీర్ నగర్ నాళా స్లాబ్, అవంతి నగర్ తోట కమ్యూనిటీ హాల్ లో నిర్మితమైన షెడ్ ను పరిశీలించారు. కబీర్ నగర్ వాసుల చిరకాల స్వప్నం, నాళా స్లాబ్ పూర్తవడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేసి ఎమ్మెల్యే కి ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా అవంతి నగర్ తోట కమ్యూనిటీ హాల్ నందు పలు కార్యక్రమాలకు ఉపయోగ పడే విధంగా షెడ్ నిర్మాణం చేపట్టి నందుకు కాలనీ వాసులు హర్షాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సి. హెచ్ సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి తిరుపతి, నాగుల సత్యం, కబీర్ నగర్ అధ్యక్షులు జోసెఫ్, మోహన్ రెడ్డి, వెంకటేశ్వర్లు, బోడ శ్రీనివాస్, సత్యనారాయణ, తుకారాం, ధర్మయ్య, నర్సింహా గౌడ్, శశి, అశ్విన్, జనార్ధన్, అశోక్, దినేష్, శేఖర్, రాజు, వేణు, ఇంజనీరింగ్, వాటర్ వర్క్స్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సంచారపురి కాలనీ సమస్యలపై సమీక్ష సమావేశం

## జేఎంఆర్ హామీ -- త్వరితగతిన పరిష్కారానికి చర్యలు



**బోయిన్ పల్లి, మార్చి 02 (ప్రజా జ్యోతి):** సంచారపురి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులతో జక్కుల మహేశ్వర్ రెడ్డి సమావేశమై కాలనీలో నెలకొన్న పౌర సమస్యలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సభ్యులు కాలనీలో భూగర్భ డ్రైనేజీ లైన్ల ఏర్పాటు, సీసీ రోడ్ల నిర్మాణం, విద్యుత్ స్థంభాల ఏర్పాటు, విద్యుత్ లైన్ల రీకండక్టరింగ్ వంటి సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. కాలనీలో ప్రాథమిక వసతులు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వారు వివరించారు. సభ్యుల వినతిని శ్రద్ధగా విన్న జేఎంఆర్, సంబంధిత అధికారుల దృష్టికి సమస్యలను తీసుకెళ్లి, పనులు త్వరితగతిన ప్రారంభమై పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. కాలనీ అభివృద్ధికి తన వంతు కృషి కొనసాగుతుందని తెలిపారు. కాలనీ ప్రజల సంక్షేమం కోసం వెల్ఫేర్ అసోసియేషన్ చేస్తున్న సేవలను ఆయన అభినందించారు.

# కూకట్‌పల్లి మాజీ కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ జన్మదిన వేడుకలు ఘనంగా



**బోయిన్ పల్లి, మార్చి 02 (ప్రజా జ్యోతి):** కూకట్‌పల్లి మాజీ కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ జన్మదినాన్ని పురస్కరించుకుని శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. ఈ సందర్భంగా ఓల్డ్ బోయిన్ పల్లి మాజీ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ హాజరై శాలువాతో సన్మానించి పూల బొకే అందజేసి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన సమాజ సేవలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. అలాగే ఓల్డ్ బోయిన్ పల్లి బిఆర్ఎస్ పార్టీ 262వ డివిజన్ సీనియర్ నాయకులు నందు యాదవ్, కిరణ్ గౌడ్, బుర్రి యాదగిరి కూడా పాల్గొని జూపల్లి సత్యనారాయణకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. నాయకత్వంలో ప్రజాసేవ మరింత విస్తరించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

## పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ చేసిన పరమేశ్వర్ రెడ్డి



**ఉప్పల్ మార్చ్ 2 ప్రజా జ్యోతి** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మాజీ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కంది శ్రవణ్ రెడ్డి ఆధ్వర్యంలో హబ్సిగూడ ప్రభుత్వ పాఠశాలలలో పదవ తరగతి చదువుతూ ఈ నెల 14 వ తారీఖున జరగబోయే పరీక్షలకు పరీక్ష సామాగ్రిని ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా విద్యార్థులందరికీ ఎగ్జామ్ పాడ్ పెన్ను పెన్సిల్ షార్ప్నర్ రబ్బర్ స్కేల్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హబ్సిగూడ జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రిన్సిపల్ పుష్ప కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కంది ఆగి రెడ్డి డివిజన్ అధ్యక్షులు విజయ్ కుమార్ ప్రధాన కార్యదర్శి ధర్మేంద్ర నాయక్ (ధర్మా) ,'నా' బ్లాక్ సెక్రటరీ మురళీ కృష్ణ ముదిరాజ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాసునాయక్ హబ్సిగూడా డివిజన్ రామాలయం చైర్మెన్ చింతలబాబురావు,సీనియర్ కాంగ్రెస్ నర్సింగ్ రావు ఎస్ టి సెల్ మల్లు నాయక్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు గుండురాజన్న,డివిజన్ సెక్రటరీ సుమన్ జవీద్ ,నాయక్, సాయికిరణ్, లక్ష్మీనారాయణ, అధిగంగధర్, ఖలీం, రాజు, సాయి,పాల్గొన్నారు

## విద్యుత్ శాఖ బోయినపల్లి డివిజన్ డీఈ గోపాల్ రావుకి ఘన వీడ్కోలు



**బోయిన్ పల్లి,మార్చి 02. (ప్రజా జ్యోతి):** విద్యుత్ శాఖ బోయినపల్లి డివిజన్ డివిజనల్ ఇంజనీర్ (డి ఈ) గోపాల్ రావు పదవీ విరమణ సందర్భంగా ఘనంగా వీడ్కోలు సభ నిర్వహించారు. ఈ కార్యక్రమం టీజీ జెన్కో ఆడిటోరియంలో జరిగింది. ఈ సందర్భంగా ఓల్డ్ బోయినపల్లి మాజీ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ హాజరై, గోపాల్ రావుని శాలువాతో సన్మానించి పూల బుక్కే అందజేశారు. ఆయన సేవలను కొనియాడుతూ, శాఖ అభివృద్ధికి చేసిన కృషిని ప్రశంసించారు. గోపాల్ రావు తన పదవీకాలంలో వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడంలో కీలక పాత్ర పోషించారని, సహచర ఉద్యోగులతో సత్సంబంధాలు కొనసాగించారని సభలో పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చందు యాదవ్, బుర్రి యాదగిరి తదితరులు పాల్గొని గోపాల్ రావు కి శుభాకాంక్షలు తెలియజేశారు.

## నల్లగండ్ల కూరగాయల మార్కెట్ సమస్యలపై ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శిరీష కి వినతిపత్రం



**శేరిలింగంపల్లి,మార్చ్ 02 (ప్రజాజ్యోతి):** బీజేపీ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు టిపిసి మెంబర్ పోరెడ్డి బుచ్చిరెడ్డి,బీజేపీ శేరిలింగంపల్లి డివిజన్ కాంటెస్టెడ్ కార్పొరేటర్ ఎల్లేష్ మాట్లాడుతూ.... ఈ యొక్క మార్కెట్ విషయంలో కొత్తగా 4 కోట్లు రూపాయలు ఖర్చుచేసి మార్కెట్ నిర్మాణం చేయడం జరుగుతుంది, ఇప్పటికే 20 నుంచి 30 షాపుల వరకు ఖాళీగా ఉన్నాయి,వాటిని వ్యాపారులకు కేటాయించకుండా,వృథాగా వదిలి పెట్టి,అనోవసరంగా ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని బిజెపి నాయకులు మండిపడ్డారు. ఈ యొక్క కొత్త షాపుల నిర్మాణం ఏమి అవసరం,ఎవరికి లబ్ధి చేకూర్చాలి అని అధికార పార్టీ నాయకులు చూస్తున్నారు,ఏదైతే స్థలంలో మార్కెట్ యార్డ్ నిర్మాణం చేస్తున్నారో అక్కడ వాహనాల పార్కింగ్ కు కేటాయించాలిఅని తెలుపుతూ భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తూ,వినతిపత్రం ఇవ్వడం జరిగింది,ఈ కార్యక్రమంలో బీజేపీ శేరిలింగంపల్లి డివిజన్ అధ్యక్షులు కిశోర్ ముదిరాజ్,మాజీ జిల్లా బీజేపీ అధికార ప్రతినిధి మారం వెంకట్,చందానగర్ డివిజన్ మాజీ బీజేపీ అధ్యక్షులు రాకేష్ దుభే , చందానగర్ డివిజన్ బీజేపీ ప్రధాన కార్యదర్శి కృష్ణకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సమస్యలపై ప్రత్యేక దృష్టి -- పాదయాత్రలో ప్రజల ఆవేదనలు విన్న నాయకుడు

### -డివిజన్ 190, 191 ఇన్‌చార్జ్ మరియు మాజీ కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్

**అల్వాల్ మార్చ్1 (ప్రజా జ్యోతి)** అల్వాల్ సర్కిల్ మచ్చ బొల్లారం డివిజన్ వీజూా హౌసింగ్ కాలనీని ఆర్‌డబ్ల్యుఏ సభ్యుల ఆహ్వానంపై సందర్శించారు. కాలనీలో సీసీ రోడ్ల అభివృద్ధి పనులపై నివాసితులతో మాట్లాడి, పాదయాత్ర నిర్వహించి వారి సమస్యలు తెలుసుకున్నారు. అవసరమైన అభివృద్ధి పనులను వేగవంతంగా చేపట్టి తన శక్తిమేరకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యుఏ అధ్యక్షుడు కె. చంద్రశేఖర్ రెడ్డి, రాజి రెడ్డి, రమేశ్, బాల్ రెడ్డి, సుబ్బా రావు, కృష్ణమూర్తి, రవీందర్ రెడ్డి, రంగారెడ్డి, లక్ష్మా రెడ్డి, ప్రతాప్, శంకర్, సుజాత, భాను, దివ్య, శ్వేత, లత, రాధ, సరస్వతి, హరిత తదితరులు పాల్గొన్నారు. తదనంతరం కాశీపురం కాలనీలో నూతనంగా ఎన్నికైన ఆర్‌డబ్ల్యుఏ బాడీని కలిసి అభినందనలు తెలిపారు. అధ్యక్షుడు మహీపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎ. అరుణ్ కుమార్ రెడ్డి, సంతోష్, దేవేందర్ రెడ్డి, సాయిబాబా, ప్రభాకర్‌లను శాలువాలతో సత్కరించి



నిరంతర సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సురేందర్ రెడ్డి, శ్రీశైలం యాదవ్, నవీన్, వెంకటేష్, స్వామి, సందీప్ రెడ్డి, వెంకట్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## 2026--27 (పి ఎల్ పి) పుస్తకావిష్కరణలో పాల్గొన్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**అల్వాల్ మార్చ్ 2 (ప్రజా జ్యోతి)** జిల్లా కలెక్టరేట్ కార్యక్రమంలో నిర్వహించిన సంప్రదింపులు కమిటీ ( డి సి సి) జిల్లా స్థాయి సమీక్ష కమిటీ ( ఎల్ డి ఆర్ సి) సమావేశానికి మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి హాజరయ్యారు. సోమవారం జరిగిన సమావేశం జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మరియు అదనపు జిల్లా మెజిస్ట్రేట్ డి. విజయేందర్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. కార్యక్రమంలో ఎల్ డి ఎం , శివ ప్రసాద్ ఆర్.బి.ఐ ఏజీఎం ఎం.జెడ్. రెహమాన్, నాబార్డ్ మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లా డెవలప్మెంట్ మేనేజర్ అఖిల్ పున్నా తదితరులు పాల్గొన్నారు. వివిధ బ్యాంకుల అధికారులు, సిబ్బంది, ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ సంఘాల అధికారులు, వివిధ రుణాలకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ పేద మరియు బలహీన వర్గాలకు బ్యాంకులు చేయూతనివ్వాలని కోరారు. 2026--27 సంవత్సరానికి సంబంధించిన పొటెన్షియల్ లింక్డ్ క్రెడిట్ ప్లాన్ (పి ఎల్ పి) పుస్తకాన్ని ఆవిష్కరించారు. సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ సభ్యులకు అందించే రుణాలు సకాలంలో మంజూరు చేసి వారి ఆర్థికాభివృద్ధికి దోహదం చేయాలని బ్యాంకర్లకు సూచించారు. జీరో అకౌంట్ ద్వారా రుణాలు మంజూరు చేస్తూ ఎలాంటి అదనపు ఛార్జీలు విధించకూడదని స్పష్టం చేశారు. బ్యాంకుల వద్ద ఎదురయ్యే ఇబ్బందులను తొలగించి లబ్ధిదారులకు సౌకర్యవంతమైన విధానం అమలు చేయాలని కోరారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ మరియు ఇతర బలహీన వర్గాలకు వివిధ రుణ పథకాలపై విస్తృత అవగాహన కల్పించి వారి ఆర్థికాభివృద్ధిని బలోపేతం చేయాలని సూచించారు. ముఖ్యంగా ముద్ర, పీ.ఎం. విశ్వకర్మ, పిఎంఇజిపి, పిఎంఎఫ్ఎంఇ, ఎంఎస్ఎంఇ, ర్యాంప్ వంటి పథకాల ద్వారా యువత, మహిళలు, స్వయం ఉపాధి దారులకు రుణాలు అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మహిళా సంక్షేమం మరియు సాధికారత కోసం ప్రత్యేక దృష్టి పెట్టాలని, రుణాలపై ఉన్న సందేహాలను లబ్ధిదారులతో నేరుగా సంప్రదించి నివృత్తి చేయాలని బ్యాంకు అధికారులను కోరారు. బ్యాంకింగ్ సేవల విషయంలో ప్రజలకు ఎదురయ్యే సమస్యలపై ఎమ్మెల్యే గారు సంబంధిత అధికారులను నిలదీశారు. సంబంధిత అధికారులు త్వరలో పూర్తి వివరాలు అందజేస్తామని హామీ ఇచ్చారు. ప్రజల ఆర్థికాభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం, బ్యాంకులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి గారు సూచించారు.

# అంతర్ రాష్ట్ర మాదక ద్రవ్యాల ముఠా అరెస్ట్

### 164 కేజీల గంజాయి పట్టివేత ఎల్బీనగర్ డీసీపీ అనురాధ

**ఎల్బీనగర్( ప్రజా జ్యోతి) ప్రతినిధి:** గంజాయి స్మగ్లింగ్ చేస్తున్న ఇద్దరు అంతరాష్ట్ర స్మగ్లర్లను మల్కాజ్?గిరి కమిషనరేట్?, ఎస్?వోటీ పోలీసులు అరెస్ట్? చేశారు. ఈ మేరకు సోమవారం ఎల్బీనగర్ లోని డీసీపీ కార్యాలయంలో డీసీపీ అనురాధ విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఒడిశా రాష్ట్రానికి చెందిన గజపతి జిల్లా దరియాంబ గ్రామానికి చెందిన నబిన్ సబార్(28) , అదే రాష్ట్రానికి చెందిన అద్వా జిల్లా అంతరాబా గ్రామానికి చెందిన సుధ్కర్ మండల్(27) ఇద్దరు డ్రైవర్లుగా పని చేస్తున్నారు. ఆర్థిక సమస్యల కారణంగా గంజాయిని స్మగ్లింగ్? చేసి సులభంగా డబ్బు సంపాదించాలని నిర్ణయించుకున్నారు. ఈ క్రమంలో ఒడిశాలోని బర్మాపూర్ అనే మాదకద్రవ్యాల వ్యాపారితో పరిచయం ఏర్పడి, అతడి వద్ద డ్రైవర్లుగా పని చేస్తున్నారు. ఒడిశా నుంచి మహారాష్ట్ర, కర్ణాటక ఇతర ప్రాంతాలకు ఒకసారికి గంజాయిని స్మగ్లింగ్? చేస్తే రూ. 60 వేలు ఇచ్చేవాడు. గతంలో నబిన్, సుధ్కర్ మండల్ కర్ణాటక రాష్ట్రంలో రెండుసార్లు విజయవంతంగా గంజాయిని డెలివరీ చేశారు. భారీగా లాభాలు వస్తుండడంతో మరోసారి హైదరాబాద్ కు గంజాయిని సరఫరా చేయడానికి ఇద్దరు కిరాయికి ఒప్పుకున్నారు. దీంతో నిందితులు కియా కారు (ఖ్రా-39-ు=-2975) లో 80 ప్యాకెట్లలో 164. 86 కిలోల గంజాయిని బ్రౌన్ కలర్ టేప్‌తో చుట్టి కారు డిక్కీలో వేసుకుని



హైదరాబాద్‌లోని అబ్దుల్లాపూర్ మెట్టు వద్ద ఔటర్ రింగ్ రోడ్డు ఎగ్జిట్ నంబర్ 11కు ఆదివారం మధ్యాహ్నం వరకు చేరుకుంటారు. ఈ విషయం కంటోన్మెంట్? జోన్? ఎస్వోటీ పోలీసులకు తెలిసింది. పక్కా సమాచారంతో ఎస్వోటీ పోలీసులు, అబ్దుల్లాపూర్ మెట్టు పోలీసులు ఔటర్ రింగ్ రోడ్డు వద్ద కారును పట్టుకున్నారు. కారును తనిఖీ చేయగా .. గంజాయి దొరికింది. అలా 164. 86 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు వీరిద్దరిని అరెస్టు చేసి, రిమాండ్ కు తరలించారు. నిందితుడు నబిన్ సబర్ పై గతంలో ఒడిశాలో కేసు నమోదైనట్లు గుర్తించారు. ఈ సమావేశంలో ఎల్బీనగర్ డీసీపీ అనురాధ, మల్కాజ్‌గిరి, ఎస్వోటీ అదనపు డీసీపీలు మనోహర్, నర్సింహ రెడ్డి, ఎల్బీనగర్ అదనపు డీసీపీ కోటేశ్వరరావు, ఎస్వోటీ అదనపు డీసీపీ కాశిరెడ్డి, అదనపు ఏసీపీ అంజయ్య, కంటోన్మెంట్ ఎస్వోటీ సీఐ శ్రీనివాస్, అబ్దుల్లాపూర్‌మెట్ పోలీస్ స్టేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో మిద్దెల మల్లారెడ్డి ఫిర్యాదు

**శేరిలింగంపల్లి, మార్చ్ 02 (ప్రజాజ్యోతి):** మదీనా గూడ డివిజన్ అభివృద్ధి ధ్యేయంగా ఈరోజు ప్రజావాణిలో మంజీరా రోడ్డు పైన స్ప్రింగ్ వ్యాలీ స్కూల్ ముందు కల్వర్టు నిర్మించాలని ముచ్చటగా ఐదవ సారి ప్రజావాణిలో ఫిర్యాదు చేయడం జరిగింది. నా ఫిర్యాదుకు స్పందించిన డిప్యూటీ కమిషనర్ శశిరేఖ రెడ్డి ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ డి ఈ శ్రీదేవి కి చెప్పడం జరిగింది అతి త్వరలో ఈ కల్వర్టును పునరుద్ధరణ చేస్తామని వారు తెలిపినారు వారికి మిద్దెల మల్లారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.



# భక్తుల సహకారంతో రాములగుట్ట అభివృద్ధికి కృషి చేస్తాం

**- లక్ష్మాపూర్ రాములగుట్ట నూతన కమిటీ ఎన్నిక**

**- అధ్యక్షులుగా చిత్తయ్య గౌడ్, ప్రధాన కార్యదర్శిగా సింగం పవన్ కుమార్ ఎన్నిక**



**శామీర్ పేట్, మార్చి 02, (ప్రజాజ్యోతి)** భక్తుల సహకారంతో లక్ష్మాపూర్ రాములగుట్ట అభివృద్ధికి కృషి చేస్తామని నూతన అధ్యక్షులు ఎల్లగౌని చిత్తయ్య గౌడ్, ప్రధాన కార్యదర్శి సింగం పవన్ కుమార్ లు అన్నారు. మూడుచింతలపల్లి మున్సిపాలిటీ లక్ష్మాపూర్ పరిధిలోని రాములగుట్ట ప్రాంగణంలో రాములగుట్ట కమిటీ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. శ్రీరాములగుట్ట ప్రస్తుత కమిటీ పదవి కాలం ముగియడంతో ఈ సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్ష పదవికి ఎన్నిక నిర్వహించగా 25వేలు డిపాజిట్ చెల్లించి ఆరుగురు పోటీపడగా డ్రా పద్ధతిలో ఎన్నిక నిర్వహించారు. యువ నాయకులు చిన్నలచ్చ శ్రీనివాస్ గౌడ్ చేత డ్రా తీయించగా డ్రాలో చిత్తయ్య గౌడ్ పేరు వెల్లడంతో అయనను అధ్యక్షునిగా ప్రకటించారు. అనంతరం మిగతా పదవులకు జరిగిన ఎన్నికల్లో ఉపాధ్యక్షుడిగా మాడబోయిన సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా సింగం పవన్ కుమార్, కోశాధికారిగా లగిశెట్టి అరుణ్, సంయుక్త కార్యదర్శిగా తోట పరమేష ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికల నిర్వాహకులుగా తమ్మలి నాగరాజు పంతులు వ్యవహారించారు. నూతనంగా ఎన్నికైన కమిటీని గ్రామ పెద్దలు,యువకులు శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపి సింగం సత్యనారాయణ, మాజీ సర్పంచ్ సింగం ఆంజనేయులు,మాజీ ఎంపీటీసీ పారుపల్లి నాగరాజు, మాజీ ఉపసర్పంచులు కటికెల వైద్యనాథ్, మాడబోయిన రామకృష్ణ , పెద్దలు సింగం జైహింద్,బండి జగన్నాధం, క్యాతం మధుక్రిష్ణ, కిసరి నర్సిములు, కటికెల వెంకటస్వామి, యువ నాయకులు బండి రవీందర్, శంకర్, బాలేష్, గోపి,సాయిశ్రీనివాసచారి, శ్రీశైలం,కరుణాకర్, వంశీ, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# శంషాబాద్ లో అక్రమ రెడీమిక్స్ ప్లాంట్లపై రెవెన్యూ అధికారులు కొరడా

**-విజిలెన్స్ అధికారుల ఆదేశాలతో రెడీమిక్స్ ప్లాంట్లపై దాడులు**

**- అనుమతి లేకుండా అక్రమంగా 18 రెడీమిక్స్ ప్లాంట్లు గుర్తింపు**

**- 5 రెడీమిక్స్ ప్లాంట్లు సీజ్**

**- మిగతా 13 రెడీమిక్స్ ప్లాంట్లు త్వరలో సీజ్**

**- సీజ్ చేసిన రెడీమిక్స్ ప్లాంట్ అను తిరిగి నడిపిస్తే క్రిమినల్ కేసులు**

**- శంషాబాద్ తహసిల్దార్ రవీందర్ దత్**



**రాజేంద్రనగర్,మార్చి 02 (ప్రజా జ్యోతి)** సీజ్ చేసిన రెడీమిక్స్ ప్లాంట్ అను తిరిగి నడిపిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని శంషాబాద్ తహసిల్దార్ రవీందర్ దత్ హెచ్చరించారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ జీఎచ్ఎంసి సర్కిల్ కొత్వాల్ గూడ డివిషన్‌లో ఉన్న అక్రమ రెడీమిక్స్ ప్లాంట్లపై రెవెన్యూ అధికారులకు కొరడా జులిపించారు. శంషాబాద్ సర్కిల్ కొత్వాల్ గూడ డివిజన్ ఔటర్ రింగ్ రోడ్డు పక్కన 111 జీవో కు విరుద్ధంగా ఎలాంటి అనుమతి లేకుండా అక్రమంగా రెడిమిక్స్ ప్లాంట్ నిర్వహిస్తున్నారని దానివల్ల చుట్టుపక్క ప్రాంతాల్లో ఉన్న ప్రజలకు వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ తో పాటు పొల్యూషన్ కంట్రోల్ కూడా అధికారులకు స్థానికులు ఎన్నోసార్లు ఫిర్యాదు చేశారు. దీనితో కలెక్టర్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్,విజిలెన్స్ అధికారుల ఆదేశాలతో శంషాబాద్ తాసిల్దార్ రవీందర్ దత్ ఆధ్వర్యంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ కృష్ణ,,రెవెన్యూ బృందం అక్రమ రీమిక్స్ ప్లాంట్లను సర్వే చేసి 18 గా గుర్తించి, గతంలో నోటీసులు ఇచ్చిన వివరణ ఇవ్వకపోతే అక్రమ రెడీమిక్స్ ప్లాంట్లను సీజ్ చేయాలని ఆదేశించడంతో సోమవారం 5 అక్రమ రెడీమిక్స్ ప్లాంట్లను సీజ్ చేశారు. మిగతా 13 రెడీమిక్స్ ప్లాంట్లను త్వరలో సీజ్ చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కొత్వాల్ గూడ లో గత కొన్ని సంవత్సరాలుగా ఎలాంటి అనుమతి లేకుండా రెడీమిక్స్ ప్లాట్లు నడుస్తున్నాయని గతంలో ఎన్నోసార్లు ఫిర్యాదులు కూడా వచ్చాయన్నారు ఫిర్యాదు ఆధారంగా నోటీసులు కూడా ఇచ్చామని ఎలాంటి వివరణ లేకపోవడంతో పై అధికారుల ఆదేశాలతో అక్రమ రెడీమిక్స్ ప్లాంట్లను సీజ్ చేయడం జరిగింది అన్నారు కేసులు నమోదు చేస్తామని తహసిల్దార్ రవీందర్ దత్ హెచ్చరించారు. రెడీమిక్స్ ప్లాంట్లు మళ్లీ తిరిగి నడిపిస్తే నేరుగా రెవెన్యూ కార్యాలయంలో ఫిర్యాదు చేయాలని సూచించారు.

# పదవ తరగతి పరీక్షలో జిల్లాలోనే ఉత్తమ ఫలితాలు సాధించాలి

**విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలి**

**-రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**

**శంషాబాద్ లోని జిల్లా ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులతో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖాముఖి**





**రాజేంద్రనగర్, మార్చి 02 (ప్రజా జ్యోతి)** పదవ తరగతి పరీక్షలో జిల్లాలోనే ఉత్తమ ఫలితాలు సాధించాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పేర్కొన్నారు.
పదవ తరగతి విద్యార్థులకు పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో సోమవారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లోని జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులతో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ముఖాముఖి నిర్వహించి వారికి సలహాలు సూచనలు చేశారు. అనంతరం పాఠశాలలో విద్యార్థులకు ఏర్పాటుచేసిన మధ్యాహ్న భోజనాన్ని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ స్వయంగా పరిశీలించారు, విద్యార్థులకు మెనూ ప్రకారం గుడ్లు పౌష్టికాహారం అందించాలని సూచించడం సూచించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని అన్నారు. ప్రభుత్వం కూడా విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులకు ఉదయం టిఫిన్ తో పాటు మధ్యాహ్న భోజనం కూడా నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశించిందన్నారు. ప్రతి ఒక్క విద్యార్థికి పదవ తరగతి పరీక్ష అనేది తొలిమెట్టు లాంటిది అన్నారు. పరీక్షల్లో ఉపాధ్యాయులు చెప్పిన విధానాన్ని పాటిస్తూ ప్రశాంతంగా పరీక్షలు రాసి ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. జిల్లాలోని శంషాబాద్ చదువు పదో తరగతి విద్యార్థులు మంచి మార్కులు తెచ్చుకొని మొదటి స్థానంలో నిలవాలని సూచించారు. అలాంటప్పుడే ఉపాధ్యాయులకు మాకు కూడ, మంచి పేరు వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడీఓ మున్ని,ఎంపిఓ రమేష్ గౌడ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,నాయకులు నీరటీ రాజు ముదిరాజ్, దూడల వెంకటేష్ గౌడ్, దవనాకర్ గౌడ్, మహేందర్ ముదిరాజ్, ఆంజనేయులు, శ్రీకాంత్ గౌడ్, సంతోష్ గౌడ్, విటల్ నాథ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# దైవ చింతనతో మానసిక ప్రశాంతత

**-రాములగుట్ట సంయుక్త కార్యదర్శి తోట పరమేష్**



**శామీర్ పేట్, మార్చి 02, (ప్రజాజ్యోతి)** దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని రాములగుట్ట నూతన కమిటీ సంయుక్త కార్యదర్శి తోట పరమేష్ అన్నారు. మూడుచింతలపల్లి మున్సిపాలిటీ లక్ష్మాపూర్ రాములగుట్ట సంయుక్త కార్యదర్శిగా తోట పరమేశ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ లక్ష్మాపూర్ ప్రజా ప్రతినిధులు, పెద్దలు, యువకులు సహకారంతో రాములగుట్ట కమిటీ కార్యవర్గం తో కలిసి రాములగుట్ట అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. నాపై నమ్మకంతో రాములగుట్ట సంయుక్త కార్యదర్శి గా ఎన్నుకున్నందుకు నాకు సహకరించిన ప్రతిఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

# హఫీజ్‌పేట్ డివిజన్ లో సీసీ రోడ్డు పనులు పూర్తి చేయడంలో నిర్లక్ష్యం:

**-కైతాపురం జితేందర్ హఫీజ్‌పేట్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు**




**శేరిలింగంపల్లి,మార్చ్ 02 (ప్రజాజ్యోతి):** హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు కైతాపురం జితేందర్ ఆధ్వర్యంలో ,సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్,మియాపూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కి హఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోనీ పెండింగ్ లో ఉన్న సీసీ రోడ్డు పనులు పూర్తి చేయాలి అని వినతి పత్రం ఇవ్వడం జరిగింది, ఈ సందర్భంగా హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు కైతాపురం జితేందర్ మాట్లాడుతూ...హఫీజ్ పేట్ డివిజన్ హుడా కాలనీ, గంగారాం గ్రామం,సాయి నగర్,హఫీజ్ పేట్ గ్రామం కుమ్మర బస్తీలో సీసీ రోడ్లు చాలా దారుణంగా ఉన్నాయి,మొత్తం రోడ్ల పగుళ్లు అయ్యి ,నడవలేని పరిస్థితి, బైకులు,వాహనాల ప్రయాణం చేయాలంటే చాలా కష్టంగా ఉంది,ప్రజలు నిత్యం ఉపయోగించే రోడ్డు సరిగ్గా లేక,స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు,గతంలో కూడా మియాపూర్ డీసీ కి పలుమార్లు వినతిపత్రం ఇచ్చిన ఇప్పటి వరకు పనులు ప్రారంభించలేదు,కావున త్వరగా పనులు పూర్తి చేయాలని భారతీయ జనతా పార్టీ తరఫున డిమాండ్ చేస్తూ వినతి పత్రం ఇవ్వడం జరిగింది,మియాపూర్ డిప్యూటీ కమిషనర్ స్పందిస్తూ వెంటనే పనులు ప్రారంభిస్తామని సంబంధించిన అధికారులకు సూచన ఇచ్చి,పనులు పూర్తి చేస్తాము అని అన్నారు, ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా మాజీ అధికార ప్రతినిధి డాక్టర్ అజిత్ సేనాపతి,హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ మాజీ అధ్యక్షులు శ్రీధర్ రావు,బిజెపి సీనియర్ నాయకులు వనమా శ్రీనివాస్ గుప్తా,మోహన్ ముదిరాజ్,హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ ఉపాధ్యక్షులు మారెళ్ల వెంకటేశ్వర్లు,టీ. శివ,బీజేపీ హఫీజ్ పేట్ డివిజన్ ప్రధాన కార్యదర్శి జగన్ గౌడ్,బీజేపీ నాయకులు అశోక్ ముదిరాజ్,శేఖర్ ముదిరాజ్,హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి రాజు గౌడ్,హఫీజ్ పేట్ డివిజన్ బీజేవైఎం ప్రధాన కార్యదర్శి బాలరాజు,బీజేపీ నాయకులు అశోక్ కుమార్,హరీష్, చందు,నారాయణ,నరసింహ,మూర్తి, పాల్గొన్నారు.

# నూతన ఆర్డీవోను కలిసిన సీపీఐ నేతలు

**- గిరిజన రైతుల సమస్యపై వినతి**



**చేవెళ్ల మార్చి 02(ప్రజా జ్యోతి):** చేవెళ్ల నూతన ఆర్డీవోగా బాధ్యతలు స్వీకరించిన పార్థసింహారెడ్డిని సీపీఐ జాతీయ, రాష్ట్ర నాయకులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీపీఐ జాతీయ సమితి సభ్యుడు పాలమాకుల జంగయ్య, రాష్ట్ర సమితి సభ్యుడు పానుగంటి పర్వతాలు, రాష్ట్ర కమిటీ సభ్యుడు కె. రామస్వామి, జిల్లా కార్యవర్గ సభ్యుడు భారతరాజు నరసింహ, జిల్లా సమితి సభ్యులు దత్తు నాయక్, కే. చంద్రయాదవ్, సక్రు నాయక్, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు. మోకిలా గ్రామానికి చెందిన పొన్నగట్టు తాండ గిరిజన రైతుల సమస్యను ఆర్డీవో దృష్టికి తీసుకువచ్చారు. ఐదు ఎకరాల అసైన్డ్ భూమిని ల్యాండ్ పోలింగ్‌లో స్వాధీనం చేసుకుని, ఎకరాకు 800 గజాల చొప్పున ఇవ్వాల్సిన 4000 గజాలు ఇప్పటివరకు అందలేదని తెలిపారు. బోగస్ పేర్లు చేర్చి నిజమైన లబ్ధిదారులకు అన్యాయం జరిగిందని ఆరోపించారు. బోగస్ ఎంట్రీలపై విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకుని గిరిజన రైతులకు న్యాయం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# వార్షికోత్సవం:

## -ప్రత్యేక పూజల్లో పాల్గొన్న బాలింగ్ గౌతమ్ గౌడ్



**శేరిలింగంపల్లి,మార్చ్ 02 (ప్రజాజ్యోతి):** హఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని జనప్రియ అపార్ట్మెంట్ శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయ 26వ వార్షికోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా హఫీజ్‌పేట్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాలింగ్ గౌతమ్ గౌడ్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గౌతమ్ గౌడ్ మాట్లాడుతూ.. ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని, లోకకళ్యాణం కోసం ఇలాంటి ధార్మిక కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్ గౌడ్, గురు ప్రసాద్,రాము గౌడ్, బ్రహ్మానంద రెడ్డి, శ్రీనివాస్ మరియు నాయుడు తదితరులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# కమిషనర్ కార్యాలయము, మల్కాజిగిరి నగరపాలక సంస్థ

## ఎం ఎం సి లో మొదటి సర్వసభ్య సమావేశం



**ఉప్పల్ మార్చ్ 2 ప్రజా జ్యోతి** ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం ఎం సి ప్రత్యేకాధికారి జయేష్ రంజన్, ఐ ఏ ఎస్ అధ్యక్షతన మొదటి సర్వసభ్య సమావేశం పాల్గొన్న కమిషనర్ ఎం ఎం సి . టి వినయ్ క్రిష్ణారెడ్డి, ఐ ఏ ఎస్ జోనల్ కమిషనర్లు ఎం ఎం సి ప్రధాన కార్యాలయ విభాగాధిపతులు మల్కాజిగిరి నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ఓ అర్బన్ డెవలప్మెంట్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం ఎం సి ప్రత్యేకాధికారి జయేష్ రంజన్, ఐ ఏ ఎస్ అధ్యక్షతన మొదటి సర్వసభ్య సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో ఎజెండాలోని 15 అంశాలపైన విస్తృతంగా చర్చించారు. కమిషనర్ ఎం ఎం సి టి వినయ్ క్రిష్ణారెడ్డి ఐ ఏ ఎస్ జోనల్ కమిషనర్లు విభాగాధిపతులు పాల్గొన్నారు

# ప్రజాస్వామ్య విలువలకు నిదర్శనం దుద్దిళ్ల శ్రీపాదరావు: సీపీ డాక్టర్ ఎం.రమేష్



**శేరిలింగంపల్లి, మార్చ్ 02 (ప్రజాజ్యోతి):** ?ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ స్పీకర్, దివంగత నేత దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి వేడుకలను సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్‌లో ఈరోజు ఘనంగా నిర్వహించారు. కమిషనరేట్ లో ఏర్పాటు చేసిన శ్రీ–పాదరావు చిత్రపటానికి సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం. రమేష్ పూలమాల వేసి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. ప్రజాసేవలో శ్రీపాదరావు చూపిన నిబద్ధత,నిరాడంబరత నేటి తరానికి స్ఫూర్తిదాయకమన్నారు. ఉమ్మడి రాష్ట్ర శాసనసభ స్పీకర్‌గా ఆయన బాధ్యతలు నిర్వహించిన తీరు అద్వితీయమని కొనియాడారు. సభలో క్రమశిక్షణను కాపాడటంతో పాటు పారదర్శకతకు, ప్రజాస్వామ్య విలువలకు ఆయన పెద్దపీట వేశారని గుర్తుచేశారు. ప్రజాహితమే పరమావధిగా ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని సీపీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ డీసీపీ టి. అన్నపూర్ణ, క్రైమ్స్ డీసీపీ ముత్యంరెడ్డి, ట్రాఫిక్ డీసీపీ – × రంజన్ రతన్ కుమార్, మాదాపూర్ ట్రాఫిక్ ఏడీసీపీ హనుమంతరావు,వెల్ఫేర్ స్టార్స్ ఆర్ఐ అనిల్,ఎస్టేట్ ఆఫీసర్ ఆర్ఐ హిమకర్, అకౌంట్స్ విభాగం ప్రతినిధులు,మినిస్టీరియల్ స్టాఫ్,ఇతర పోలీసు సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మంచినీటిని పొదుపుగా వాడుకోవాలి బేరి రామచందర్ యాదవ్



**శేరిలింగంపల్లి, మార్చ్ 02 (ప్రజాజ్యోతి):** మిషన్ భగీరథ పైపు నల్ల కనెక్షన్ ఇంటింటికి మంచినీటిని వృధాగా పోనివ్వకుండా టాపులు అమర్చుకోవాలి కాలనీవాసులకు అవగాహన ప్రాణాధారమైన మంచి నీటిని కాపాడుకొని పొదుపుగా వాడుకొని నీటిని వృధా చేయకుండా సద్వినియోగం చేసుకోవాలని అవగాహన కల్పించిన శేరిలింగంపల్లి గచ్చిబౌలి డివిజన్ నల్లగండ్ల నేతాజీ నగర్ కాలనీ అధ్యక్షులు బేరిరామచంద్ర యాదవ్ కార్యవర్గ కమిటీ సభ్యులు. వేసవికాలం అప్పుడే వచ్చేసింది ఎండలు ముదిరిపోయి 33 డిగ్రీల వరకు తెలంగాణ రాష్ట్రంలో ఎండలు కాస్తున్నాయి ప్రజల దాహార్తి తీర్చడానిక హైదరాబాద్ పట్టణం వాటర్ వర్క్స్ సంబంధించిన సూచనలమేరకు నేతాజీ నగర్ కాలనీ వాసులకు ముఖ్యంగా మహిళ సోదరీమణులకు నీటిని సద్వినియోగం చేసుకోవాలని ట్యాంకులు నిండిన వెంటనే దాన్ని ఆఫ్ చేయడం రోడ్లమీద నీరు పారే విధంగా వదలరాదని దుర్వినియోగం,వీటిని వృధా చేయకూడదని విజ్ఞప్తి చేయడం జరిగింది ముఖ్యంగా వేసవి కాలంలో ఆఖరుగా నీటి ఎద్దడి వచ్చే ఆస్కారం కూడా ఉంటుంది మనకు సింగూరు మంజీరా కృష్ణ గోదావరి నీళ్ల ఆధారం వలన హైదరాబాద్ పట్టణంలో నీటి సరఫరా చేయడం జరుగుతుంది కాబట్టి మనం కూడా ప్రభుత్వానికి వాటర్ వర్క్స్ బోర్డ్ కు కూడా సహకరించి నీటిని సద్వినియోగం చేసుకోవాలని ప్రజానీకానికి పిలుపునివ్వడం జరిగింది శేరి లింగంపల్లిలో కూడా ప్రజలందరూ నీటిని సద్వినియోగం చేసుకొని వాడుకోవాలని విన్నవించుకోవడం జరిగింది. లోతట్టు ప్రాంతాలలో నీళ్లు పట్టుకున్న తర్వాత వృధాగా వదిలేస్తునారని మా దృష్టికి వచ్చింది టాప్ లు బిగించుకొని మీకు అవసరమైన నీళ్లు పట్టుకున్న తర్వాత ట్యాప్లు బంద్ చేయాలని నీళ్లు వృధా చేయరాదని అందరికీ కోరుకోవడం జరిగింది.

# శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి దేవాలయం ఈవో చైర్మన్‌పై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు

**ఉప్పల్ మార్చి 2 ప్రజా జ్యోతి** రామంతపూర్‌లోని శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి దేవాలయం చైర్మన్ ఈవో వ్యవహార శైలిపై తీవ్ర ఆక్షేపణలు వ్యక్తం చేస్తూ, సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఉప్పల్ పోలీస్ స్టేషన్‌లోనూ ఎండోమెంట్స్ కమిషనర్ హనుమంతరావు కు వినతిపత్రంసమర్పించారు. ఫిర్యాదులో పేర్కొన్న అంశాల ప్రకారం, దేవాలయ చైర్మన్ అనుచిత ప్రవర్తన, మహిళలపై అసభ్యకర వ్యాఖ్యలు చేయడం, దేవాలయంలోకి మద్యం సేవించి రావడం వంటి చర్యలు భక్తుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉన్నాయని తెలిపారు. అదేవిధంగా ప్రసాదాల కోసం వచ్చే సామాగ్రి మాయమవడం, ప్రజా ప్రతినిధులను పట్టించుకోకపోవడం ఒకే రాజకీయ పార్టీకి చెందిన వారికి ప్రాధాన్యం ఇవ్వడం వంటి అంశాలు దేవాలయ పరిపాలనపై అనుమానాలు కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. ఎంతో ప్రాచీనత మహిమ కలిగిన ఈ దేవాలయానికి ఇలాంటి వ్యవహారాల వలన చెడు పేరు వస్తోందని, భక్తుల విశ్వాసాన్ని కాపాడేందుకు సంబంధిత అధికారుల ద్వారా సమగ్ర విచారణ జరిపి తగిన క్రమశిక్షణ



చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో బండారు వెంకట్రావు రేవు నరసింహా సంతోష్ గుప్తా జగన్ యాదవ్ తాళ్ల బాలకృష్ణగౌడ్ అంబటి భాగ్యలక్ష్మి నారాయణదాసు, తాళ్ల మంగా, వీణ, స్వర్ణ షిండే, లింగం ముదిరాజ్, కీర్తి పాల్గొన్నారు.

# వైభవంగా భ్రమరాంబ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం

## - హాజరైన మున్సిపల్ చైర్మన్ జాం రవి

**శామీర్ పేట్, మార్చి 02, (ప్రజాజ్యోతి)** మూడుచింతలపల్లి మున్సిపల్ కేంద్రంలో శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి కామమ్మ వార్ల కళ్యాణ మహోత్సవం సోమవారం వైభవంగా జరిగింది. మూడు రోజుల పాటు భక్తి శ్రద్ధలతో వైభవంగా నిర్వహిస్తున్న ఈ కళ్యాణ మహోత్సవానికి మూడుచింతలపల్లి మున్సిపాలిటీ చైర్మన్ జాం. రవి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఏర్పాటులో భాగంగామొదటి రోజు లందకు పోవడం, గంగకు వెళ్లడం, ఓగ్గు కథ వంటి కార్యక్రమాలు చేపట్టారు. రెండో రోజు కొట్నం, అన్నదానం, అగ్నిగుండాలు, బండ్లు, బోనాలు గొలుసులు తెంపుట జరిపారు. మూడో రోజు కొండపోచమ్మకు బోనాలు, తొట్టేల ఊరేగింపు, నల్లపోశమ్మ ఓగ్గు కథ వంటి కార్యక్రమాలు జరగనున్నాయి. ఈ సందర్భంగా చైర్మన్ జాం రవిజాతర ఖర్చుల నిమిత్తం 40 వేల రూపాయలు అందజేశారు.

**అన్నదానం నిర్వహించిన కౌన్సిలర్ నీరజ్ గౌడ్**



భ్రమరాంబ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా మూడుచింతలపల్లి 6వ వార్డు కౌన్సిలర్ ర్యాకల నీరజ్ గౌడ్ భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ జాతరలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా యాదవ సంఘం ప్రతినిధులు వారిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో భక్తులు, మున్సిపాలిటీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# చేవెళ్లలో సోషల్ ఆడిట్ నిర్వహణ

## -రూ.1.93 కోట్ల వ్యయంపై సమీక్ష

**చేవెళ్ల మార్చి 02(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మండల పరిధిలో వివిధ పథకాల కింద చేపట్టిన పనులపై సోమవారం సామాజిక తనిఖీ (సోషల్ ఆడిట్) నిర్వహించారు. డీఆర్‌డీవో శ్రీలత ఆధ్వర్యంలో, అదనపు డీఆర్‌డీవో సుభాషిణి సమక్షంలో కార్యక్రమం జరిగింది. పథకాల అమలు, నిధుల వినియోగం, పనుల నాణ్యతపై సమగ్ర సమీక్ష చేపట్టారు. అధికారుల వివరాల ప్రకారం మొత్తం రూ. 1,93,20,661 వ్యయం జరిగినట్లు వెల్లడించారు. ఇందులో వేతనాల కింద రూ. 1,50,76,235, సామగ్రి కింద రూ. 42,44,426 ఖర్చు చేసినట్లు తెలిపారు. మండలంలో మొత్తం 340 ఈజీఎస్ పనులు నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఇక పంచాయతీ రాజ్ (పీఆర్) పరిధిలో 42 పనులు చేపట్టగా, వాటికి రూ. 1,06,38,991 వ్యయం జరిగినట్లు వెల్లడించారు. ఇందులో వేతనాల కింద రూ. 24,174, సామగ్రి కింద రూ. 1,06,14,817 ఖర్చు చేసినట్లు తెలిపారు. సోషల్ ఆడిట్ ద్వారా పనుల పారదర్శకతను నిర్ధారించడంతో పాటు, ప్రజల అభిప్రాయాలను సేకరించినట్లు అధికారులు తెలిపారు. సూచనలు, అభ్యంతరాలను పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఎంపీడీవో హిమబిందు, వివిధ గ్రామాల కార్యదర్శులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా హోలీస్పిరిట్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు

**విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దేందుకు నిరంతర కృషి హోలీస్పిరిట్ స్కూల్ ఇంచార్జి సిస్టర్ చిన్నమ్మా ప్రిన్సిపాల్ సిస్టర్ సంగీత**



**షాబాద్ మార్చి 02 (ప్రజాజ్యోతి)** షాబాద్ మండల పరిధిలోని హోలీస్పిరిట్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రంథాలయ చైర్మన్ ఏలుగంటి మధుసూదన్ రెడ్డి, గుడ్డిమాల్కపూర్ వాయిస్ చెర్మన్ చెంద్రశేఖర్,షాబాద్ సిఐ కాంత రెడ్డి, షాబాద్ మండల్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ లక్ష్మణ్ నాయక్ మంటేసారి స్కూల్ సుధాకర్ , కలిసి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఏలుగంటి మధుసూదనరెడ్డి, సర్కిల్ ఇన్స్పెక్టర్ కాంత రెడ్డి,చేతుల మీదుగా విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..... పాఠశాల యాజమాన్యం విద్యార్థులకు మెరుగైన విద్యను అందించడమే కాకుండా వారిని అన్ని రంగాలపై పట్టు వారికి అవగాహన కల్పిస్తున్నారన్నారు. వారిని భావిభారత పౌరులుగా తీర్చిదిద్దడంలో హోలీస్పిరిట్ యాజమాన్యం ముందు వరుసలో నిలుస్తుంది అన్నారు. ఈ సందర్భంగా పాఠశాలవిద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు పిల్లల యొక్క తల్లిదండ్రులను విశేషంగా అలరించాయి. అనంతరం హోలీస్పిరిట్ ఇంచార్జి సిస్టర్ చిన్నమ్మ, ప్రిన్సిపాల్ సిస్టర్ సంగీత మాట్లాడుతూ.... తమ పాఠశాలలో తమ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తామన్నారు. విద్యార్థులకు విద్యతో పాటుగా శారీరక శ్రమ అవసరాన్ని గుర్తించి విద్యార్థులకు ఆటపాటల్లోనూ అవగాహనా తప్పనిసరిగా అందిస్తున్నామన్నారు. వార్షికోత్సవ వేడుకలను ఇలా ఘనంగా నిర్వహించుకోవడం వలన విద్యార్థుల్లోనూ నూతన ఉత్తేజం మొలకెత్తుతుందన్నారు. అనంతరం పాఠశాల యాజమాన్యం తమసిబ్బందికి ప్రోత్సాహక బహుమతులను

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

- ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి
- ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి
- ఎమ్మెల్సీ దయానంద్ గుప్తా
- టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాస్ గుప్త
- ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ మహిళా విభాగ్ ఉప్పల స్వప్న




**ఎల్బీనగర్ (ప్రజా జ్యోతి) ప్రతినిధి :** ఎల్బీనగర్ పరిధిలోని నాగోల్ శుభం కన్వెన్షన్ లో ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాలు ఉప్పల స్వప్న శ్రీనివాస్ ఘనంగా నిర్వహించినారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎల్బీనగర్ ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు ఎమ్మెల్సీ దయానంద్ గుప్తా చికోటి ప్రవీణ్ పాల్గొని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శు భాకాంక్షలు తెలియజేస్తూ మహిళలు అన్ని రంగాలలో ముందుండాలని ఆర్థిక రాజకీయ సామాజిక ఉద్యోగ క్రీడల అన్ని విధాలుగా ముందుండాలని పురుషులతో సమానంగా సామాజిక హక్కుల కోసం పోరాటం చేయాలని ఈ సందర్భంగా అన్నారు అనంతరం మహిళలు కేక్ కట్ చేసి మహిళా దినోత్సవ సంబరాలు జరుపుకున్నారు అనంతరం ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఆధ్వర్యంలో మెగా తంబోలా నిర్వహించి మహిళలకి బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో కరాటే కళ్యాణి ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ తెలంగాణ స్టేట్ మహిళ విభాగ్ మొదటి మహిళ ఉప్పల స్వప్న, చందా భాగ్యలక్ష్మి ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ అధ్యక్షురాలు, లెంకలపల్లి మంజుల రాజు, స్టేట్ జనరల్ సెక్రెటరీ సేజు, నలిని కుమారి స్టేట్ ట్రెజరర్ కలకొండ మని మాల చీఫ్ అడ్వైజర్ , తదితరులు పాల్గొన్నారు

# శ్రీ చైతన్య స్కూల్లో ఘనంగా జాతీయ వైజ్ఞానిక దినోత్సవ వేడుకలు



**శేరిలింగంపల్లి, మార్చ్ 02 (ప్రజాజ్యోతి):** భారత శాస్త్ర ప్రపంచంలో సి.వి. రామన్ చేసిన కృషిని, అమూల్యమని, విద్యార్థులు ఈ విధమైన పరిశోధనా కార్యక్రమాల్లో పాల్గొంటే భవిష్యత్తుతో గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదుగు తారని మెహిదీపట్నం జోన్ లో ఈస్ట్ మారేడ్ పల్లి బ్రాంచ్ ప్రిన్సిపాల్ రమ్య అన్నారు. జాతీయ వైజ్ఞానిక దినోత్సవాన్ని పురస్కరించుకొని శ్రీ చైతన్యస్కూల్ బ్రాంచ్ లో సి. వి. రామన్ కి ఘన నివాళులు అర్పిస్తూ సైన్స్ ఫెయిర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ ఇలాంటి సైన్స్ ఫెయిర్ల ద్వారా విద్యార్థులలో శాస్త్రీయ దృష్టికోణం పెంపొందుతుందని, సైన్సు కేవలం ఒక చదువుగా కాకుండా, సమస్యలను పరిష్కరించే సాధనంగా ఉపయోగించాలన్నారు. భవిష్యత్తులో ఇలాంటి మరిన్ని ప్రాజెక్టులను ప్రోత్సాహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎ.జి.ఎం బి.కృష్ణ, ఆర్. ఐ చక్రి, అకాడమిక్ కోఆర్డినేటర్ జైపాల్ రెడ్డి, ప్రిన్సిపల్ రమ్య, డీన్ భిక్షపతి, సి అండ్ ఐ ఇన్చార్జిలు స్వప్న, అనిల్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్ట్ లతో ఉద్యమాన్ని ఆపలేరు

**-బీవిహెచ్ పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కావలి నర్సిములు డిమాండ్**

**బంట్వారం మార్చి 2 (ప్రజా జ్యోతి):** భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో హలో వికలాంగ చలో కొడంగల్ సిఎం రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గం కొడంగల్ లో నిర్వహించ తలపెట్టిన కార్యక్రమాన్ని అడ్డుకోవాలనే ఉద్దేశంతో భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కావలి నర్సిములును బంట్వారం పోలీస్ వారు ముందస్తు అరెస్టు చేయడం జరిగింది, ఈ యొక్క ముందస్తు అరెస్టులకు భయపడేది లేదని ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసిన గాని మా యొక్క కార్యక్రమం కొనసాగిస్తామని, వికలాంగులకు అసెంబ్లీ ఎన్నికల మేనిఫెస్టో లో ఇచ్చిన హామీలు నెరవేర్చక పోతే రాష్ట్రవ్యాప్తంగా మాయొక్క ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను.




# హోలీ సందర్భంగా మద్యం దుకాణాల మూసివేత: సైబరాబాద్ సీపీ

**శేరిలింగంపల్లి, మార్చ్ 02 (ప్రజాజ్యోతి):** హోలీ పండుగ సందర్భం గా సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మద్యం దుకాణాలను మూసివేయాలని కమిషనర్ ఆఫ్ పోలీస్ డాక్టర్ ఎం. రమేష్, ఉత్తర్వులు జారీ చేశారు. శాంతిభద్రతల పరిరక్షణ దృష్ట్యా మార్చి 3, 2026 (మంగళవారం) ఉదయం 6:00 గంటల నుండి సాయంత్రం 6:00 గంటల వరకు ఈ ఆంక్షలు అమలులో ఉంటాయని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ ఎక్సైజ్ చట్టం – 1968, సెక్షన్ 20 ప్రకారం జారీ చేసిన ఈ ఉత్తర్వుల మేరకు కమిషనరేట్ పరిధిలోని వైన్ షాపులు, కల్లు దుకాణాలు మరియు రెస్టారెంట్లకు అనుబంధంగా ఉన్న బార్‌లు మూసివేయబడతాయి. అయితే స్టార్ హోటళ్లు, రిజిస్టర్డ్ క్లబ్‌లకు ఈ నిబంధన నుండి మినహాయింపు ఉంటుందని సీపీ స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన వ్యక్తికి జైలు శిక్ష



**అబ్దుల్లాపూర్ మెట్టు మార్చి 02 (ప్రజాజ్యోతి)** మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని వనస్థలిపురం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ భూపతి గట్టుమల్లు హెచ్చరించారు. శనివారం వనస్థలిపురం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో నమోదైన డ్రంక్ అండ్ డ్రైవింగ్ కేసులో అబ్దుల్లాపూర్ మెట్టు మండలానికి చెందిన మహమ్మద్ సలీం కు హయత్ నగర్ రెండవ స్పెషల్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ రెండు రోజులు జైలు శిక్ష విధించడం జరిగిందని తెలిపారు. ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ పోలీసులకు సహకరించాలన్నారు.

# 14వ వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దుతా

**-సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా**

**-కౌన్సిలర్ మద్దెల శ్రీనివాస్**



**చేవెళ్ల మార్చి 02(ప్రజా జ్యోతి):** మున్సిపల్ పరిధిలోని 14వ వార్డులో నెలకొన్న ప్రజా సమస్యలను దశలవారీగా పరిష్కరించి వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దుతానని కౌన్సిలర్ మద్దెల శ్రీనివాస్ అన్నారు. సోమవారం వార్డు అధికారితో కలిసి ఆయన పర్యటించి, కాలనీల్లో ప్రజలను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. డ్రైనేజీ సమస్య తాగునీటి కొరత వంటి సమస్యలను స్థానికులు కౌన్సిలర్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన ఆయన, డ్రైనేజీ శుభ్రపరిచే పనులు వెంటనే ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. నీటి సమస్య ఉన్న ప్రాంతాల్లో కొత్త బోర్లు ఏర్పాటు చేయడంతో పాటు, పాత బోర్లకు మరమ్మతులు చేసి ఫ్లషింగ్ చేపడతామని హామీ ఇచ్చారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రతి సమస్యను ప్రాధాన్యతగా తీసుకుని పరిష్కరిస్తానని కౌన్సిలర్ స్పష్టం చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాగరి రాములు, మాజీ వార్డు సభ్యుడు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# చంద్రగ్రహణం మంగళవారం రోజు చిలుకూరు బాలాజీ దేవాలయం మూసివేత



**మొయినాబాద్, మార్చ్ 02 (ప్రజా జ్యోతి):** చంద్రగ్రహణం రోజు చిలుకూరు బాలాజీ దేవాల యం తాత్కా లిక ంగా మూసివే యనున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. మంగళవారం 3వ తేదీ ఉదయం 7:30 గంటలకు నిత్యసేవలు ముగిసిన అనంతరం దేవాలయ ద్వారాలు మూసి వేయబడతాయి. గ్రహణ సమయమంతా ఆలయంలో ఎలాంటి దర్శనాలు నిర్వహించబడవు. సాయంత్రం 7 గంటలకు సంప్రదాయ పద్ధతిలో శుద్ధి కార్యక్రమాలు జరుగుతాయి. అయితే ఆ సమయంలో కూడా భక్తులకు దర్శనం అనుమతించబడదని స్పష్టం చేశారు. తదుపరి రోజు బుధవారం ఉదయం 6 గంటలకు సాధారణ దర్శనం పునఃప్రారంభమవుతుంది. భక్తులు ఈ విషయాన్ని గమనించి తమ దర్శన కార్యక్రమాలను అనుగుణంగా ప్రణాళిక చేసుకోవాలని ఆలయ నిర్వహణ విజ్ఞప్తి చేసింది.

# రంగుల పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో సరికొత్త వెలుగులు నింపాలి

### ఎన్కేపల్లి గ్రామ 5 వ వార్డ్ మెంబర్ మానేయ్యా.



**మోమిన్ పేట్ మార్చ్ 2 (ప్రజా జ్యోతి )** రంగుల పండుగ హోలీ ప్రతి ఒక్కరి జీవితాల్లో సరికొత్త వెలుగులు నింపాలి అని మండల పరిధిలోని ఎన్కేపల్లి గ్రామ 5 వ వార్డ్ మెంబర్ కావాలి మానేయ్యా అన్నారు మండల ప్రజలందరికీ పండుగ శు భాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంగుల పండుగ హోలీ ప్రతి ఒక్కరి జీవితాల్లో సరికొత్త వెలుగులు , ఆనందాలు విజయాలు నింపాలని ఆకాంక్షించారు ఈ హోలీ పండుగ మీ కుటుంబ సభ్యులందరి మధ్య ప్రేమానురాగాలు మరింత బలపరచాలని ప్రతి ఇంటిలో నవ్వులు ఉండాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు

# బస్సు కారు ఢీ

### -హెయిర్ బెలూన్స్ ఓపెన్ తో ప్రాణాలతో బయటపడ్డ వ్యక్తి



**తాండూరు మార్చ్ 2 ప్రజా జ్యోతి :–** వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండలం మంచన్ పల్లి గ్రామ సమీపంలోని హైదరాబాద్ ప్రధాన రోడ్డు మార్గంలో వద్ద ఎదురెదురుగా వస్తున్న ఆర్టీసీ బస్సు, కారు ఢీ కొట్టిన సంఘటన సోమవారం చోటుచేసుకుంది. స్థానికులు పెద్దేముల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వికారాబాద్ వైపు నుండి టి ఎస్ 08 ఎఫ్ టి 1095 నెంబరు గల కారు, తాండూర్ వైపు నుండి హైదరాబాద్ వెళుతున్న టీజీ, 34 జెడ్ 0074 నెంబరు గల ఆర్టీసీ బస్సు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ఘటనలో కారు ముందు భాగంలో ఉన్న హేర్ బెలూన్స్ తెరుచుకోవడంతో హంజేత్ అనే వ్యక్తి స్వల్ప గాయాలతో బయటపడ్డట్లు చెప్పారు. గమనించిన స్థానికులు 108 అంబులెన్స్ కు సమాచారం ఇవ్వడంతో గత నెల స్థలానికి చేరుకున్న 108 వాహనంలో చికిత్స నిమిత్తం తాండూరు జిల్లా ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టినట్లు పెద్దేముల్ ఎస్సై ప్రశాంత్ వర్ధన్ తెలిపారు.

# సబ్సిడీ పరికరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఎం సత్తార్



**మోమిన్ పేట్ ఏప్రిల్ 2 (ప్రజా జ్యోతి)** ప్రభుత్వం ఉద్యాన శాఖ ఇస్తున్న సబ్సిడీ డ్రిప్ పరికరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమల శాఖ అధికారి ఎంఏ సత్తార్ అన్నారు. మండల పరిధిలో నీ వెల్చాల్ గ్రామంలో రకరకాల ఉద్యాన పంటలు సాగు చేస్తున్న రైతు ఎండి ఇబ్రహీం పొలంలో నిర్వహించిన రైతు అవగాహన సదస్సు కి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బావులు బోర్లు కలిగిన రైతులు తమ పొలాలలో కూరగాయలు పంటలు సాగు చేసుకుంటే ప్రభుత్వం ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో సబ్సిడీలపై పరికరాలు అందజేస్తుందని అన్నారు చిన్న కారు రైతులకు ( ఓసి బిసి) డ్రిప్ సబ్సిడీ 90% , ఎస్సీ ఎస్టీ రైతులకు 100% స్ప్రింకర్ సబ్సిడీ 75% అన్ని కేటగిరి ల రైతులకు రూ..6341ల సబ్సిడీ ప్రభుత్వం అందిస్తుంది రైతులు ఉపయోగించుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో వెల్చాల్ సర్పంచ్ శ్రీనివాస్ , దుర్గం చెరువు సర్పంచ్ లావణ్య మోహన్ , హెచ్ ఓ అక్షిత రెడ్డి హెచ్ ఓ కమల, కొఠారి కంపెనీ మేనేజర్ రవికాంత్ మరియు వివిధ డ్రిప్ కంపెనీలో డిసిఓలు డీలర్ రైతులు తదితరులు పాల్గొనడం జరిగింది

# పూర్వ విద్యార్థుల ఆత్మీయసమ్మేళనం

### - 31 సంవత్సరాల తర్వాత కలిసిన స్నేహితులు



**మోమిన్ పెట్ మే 2 (ప్రజా జ్యోతి )** ప్రతి ఒక్కరి జీవితంలో గుర్తుండే తీపి జ్ఞాపకాలు ఎప్పటికీ గుర్తుండిపోతాయని విద్యార్థులుఉపాధ్యాయులు తెలిపారు. 1994..95 బ్యాచ్ విద్యార్థులు 31సంవత్సరాలు పూర్తి కావడంతో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని గురువులతో కలిసి వైభవంగా నిర్వహించారు పదవ తరగతి బ్యాచ్ పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం సోమవారం మండల పరిధిలోని ఏజేఆర్ ఫంక్షన్ హాల్ లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మోమిన్ పే ట్ పాఠశాల విద్యార్థు లు నిర్వహించారుఈ సందర్భంగా ఉపాధ్యాయులుమాట్లాడుతూ ప్రతి ఒక్కరి జీవితంలో చిన్నతనములో ఉన్న తీపి జ్ఞాపకాలను ఇప్పటికి గుర్తుండిపోతాయని అన్నారు. చదువు ఉంటే ఎక్కడికైనా చేరుకోవచ్చని ఉపాధ్యాయులు అన్నారు. చదువు చెప్పిన ఉపాధ్యాయులను ఆహ్వానించి ఘనంగా సన్మానించారు . చదువు అనంతరం వివిధ ప్రాంతాల్లో స్థిరపడ్డ వాళ్లందరూ వచ్చి ఒకరికొకరు కలుసుకుని మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ సంతోషంగా గడిపారు. విద్యార్థులుఉపాధ్యాయులు చిన్నప్పటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ వారి వారి ఉపన్యాసాలను అందరితో పంచుకున్నారు. విద్యార్థులు కలుసుకోవడం జరిగింది. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సంధ్య సుభాష్ గౌడ్ ప్రధానోపాధ్యాయులుఉపాధ్యాయులు పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవం



**కొడంగల్ మార్చ్ 02 ప్రజాజ్యోతి న్యూస్ :** కొడంగల్ మండలం హుసేన్‌పూర్ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవం ఘనంగా నిర్వహించుకున్నారు. ప్రధానోపాధ్యాయుడు ఇల్లూరి క్రాంతికుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సర్పంచ్ అంజిలయ్య , టీవీవీ రాష్ట్ర కార్యదర్శి రవీందర్ గౌడ్, ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు వేణుగోపాల్, ఎంపీవో జైపాల్‌రెడ్డి పాల్గొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని కోశారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో టీఎస్జీవోస్ తాలూకా అధ్యక్షుడు, పంచాయతీ కార్యదర్శి కె. కొండన్న, డివిడ్, సీనియర్ ఉపాధ్యాయులు ఎఫ్. నర్సిములు, సంగమేశ్, హనుమంతు, గోపాల్ రెడ్డి, సీఆర్పీ శ్రీనివాస్, ఉప సర్పంచ్ ఇందిరమ్మ, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ మమత, గ్రామస్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఇల్లూరి క్రాంతికుమార్, ఉపాధ్యాయురాలు సంధ్య విద్యార్థులను చదువుల్లో తీర్చిదిద్దేందుకు కృషి చేయడం అభినందనీయం అని అన్నారు.



# అపరిష్కృత సమస్యల పరిష్కారంపై అధికారులకు అదనపు కలెక్టర్ సుధీర్ ఆదేశం



**వికారాబాద్ ప్రతినిధి, మార్చి2 (ప్రజా జ్యోతి):** జిల్లాలో పెండింగ్‌లో ఉన్న సమస్యలను అధికారులు ప్రత్యేక దృష్టితో పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్ సూచించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి అదనపు కలెక్టర్ సుధీర్‌తో పాటు డిఆర్ఓ మంగీలాల్, డిఆర్డిఓ శ్రీనివాస్‌లు మొత్తం 85 అర్జీలను స్వీకరించారు. ప్రజావాణిలో ప్రధానంగా రెవెన్యూ, హౌసింగ్, భూమి సర్వే, రేషన్ కార్డులు, పెన్షన్లకు సంబంధించిన అర్జీలు ఎక్కువగా వచ్చాయి. గ్రామాల్లో డంపింగ్ యార్డ్, మంచినీటి సమస్యలపై వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులకు అదనపు కలెక్టర్ ఆదేశించారు. రెవెన్యూ అంశాలపై వచ్చిన అర్జీలను పరిశీలించి పాసుపుస్తకాలలో భూమి వివరాల్లో మార్పులు ఉంటే సరిచేయాలని డిఆర్ఓ మంగీలాల్ సూచించారు. రేషన్ కార్డుల సమస్యలను కూడా త్వరగా పరిష్కరించాలని అన్నారు. పెన్షన్లకు సంబంధించిన అర్జీలను అర్హత మేరకు మంజూరు చేస్తామని డిఆర్డిఓ శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో ఫర్హీన్ ఖాతూన్‌తో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



